# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 17, నవంబర్ 2025 | 16 పేజీలు




9లో.



కనులవిందుగా.. పద్మశాలి కార్తీకమాస

# వనభోజనాలు

వరంగల్ బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త

# పరేషన్ కిలాడీలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఆహార భద్రత కార్డుల విక్రయాల అనధికారిక దందాకి ములుగు జిల్లా వేదికగా మారింది.ఆహార భద్రత కార్డుల పంపిణీలో ప్రైవేటు వ్యక్తుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అర్హులైన లబ్ధిదారుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.ఆహార భద్రత కార్డుల పంపిణీకి అధికారికంగా ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు లేవు.అయినా రేషన్ డీలర్లు తమ స్వలాభం కోసం ఈ అక్రమ దందాకు తెరలేపారు.ఈ ఆహార భద్రత కూపన్ల దందాలో అధికారుల హస్తం ఉందా...? అనే ప్రశ్న ప్రజలు లేవనెత్తుతున్నారు.

- ములుగు జిల్లాలో ఆహార భద్రత కూపన్ల దందా
- ఆహార భద్రత కార్డుల పంపిణీలో ప్రైవేటు వ్యక్తుల ఇష్టారాజ్యం
- ఆహార భద్రత కార్డుల పంపిణీకి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు లేవు
- ఆహార భద్రత కూపన్ల దందాలో అధికారుల హస్తం ఉందా...?
- సివిల్ సప్లై శాఖలో ఓ అధికారి అక్రమార్కులతో అంట కాగుతున్నట్లు ప్రజల ఆరోపణలు..?
- ఇద్దరు మహిళా డీలర్లు ఈ దందా నడిపిస్తున్నట్లు వినికిడి..?
- మొద్దు నిద్రలో సివిల్ సప్లై శాఖ
- రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి ఒక కూపన్ కి 50 చొప్పున అక్రమంగా వసూలు

### ఆహార భద్రత కార్డు మంజూరును ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఆహార భద్రత కార్డు అందించడమే లక్ష్యం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డు మంజూరు చేసింది.ఆహార భద్రత కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) నమూనా అనేది ఒక ప్రభుత్వ పత్రం, దీనిలో లబ్ధిదారుల వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్య, అర్హత ప్రమాణాలు



2 లో..






# కౌన్ బనేగా.. కాంగ్రెస్ ప్రెసిడెంట్?

**జయశంకర్ భూపాలపల్లి,ప్రభాతవార్త, నవంబరు 16:** కౌన్ బానేగా కరోడ్‌పతి అంటూ అమితాబ్‌బచ్చన్ చేసే షోలో వేసే ప్రశ్నలు ఎంత ఉత్కంఠగా ఉంటాయో... అదే విధంగా కౌన్ బానేగా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనే పశ్న జిల్లా ప్రజల్ని మెదళ్లను తోలుస్తుంది... డీసీసీ పీఠంపై కూర్చునేదేవరు, అధికారపార్టీ జిల్లా పగ్గాలు చేతపట్టి నడిపించేదేవరనే ప్రశ్నలు జిల్లా కాంగ్రెస్ శ్రేణులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి కోసం దాదాపు 47 మంది దరఖాస్తులు చేసుకోవడం కుడా ఈ ఉత్కంఠకు ఒక కారణంగా మారింది. భూపాలపల్లి, మంథని నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతలు అధ్యక్షబరిలో ఉండటంతో ఈసారి కాంగ్రెస్ ప్రెసిడెంట్ గిరి ఎవరు చేస్తారనేది ప్రశ్నర్థాకంగా మారింది. అధ్యక్ష పదవి మాజీలకు దక్కుతుందో లేక యువతకు దక్కుతుందో చూడాలి

- ప్రెసిడెంట్ గిరి బరిలో 47 మంది ఆశావాహులు
- జూబ్లీహిల్స్‌ఉపఎన్నిక ముగియడంతో డీసీసీల ఎంపికకు మార్గం సుముగం
- డీసీసీ పీఠంపై భూపాలపల్లి,మంథని నేతల ఆశాలు
- అధ్యక్ష పదవి కోసం ఏఐసీసీ పెద్దల వద్దకు ఆశావాహుల క్యూ....

## డీసీసీ ప్రెసిడెంట్ ఎన్నికపై ఉత్కంఠ

### భారీగా దరఖాస్తులు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి కోసం భారీగా ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 47 మంది దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రధానంగా ట్రేడ యూనియన్ కార్పోరేషన్ చైర్మెన్ ఐతే

2 లో..



2 లో..

## ముంచుకొస్తున్న మరో విపత్తు..!?

# యమపాశం... "ఏఎంఆర్"

- ప్రస్తుతం ప్రతీ హాస్పటల్‌లో చాపకింద నీరులా ఉన్న విపత్తు..!!
- కరోనా ని మించిన మరో పాండమిక్..!!
- ప్రతీయేడు 41వేల డ్రగ్ రెసిస్టెన్స్ ఇన్ఫెక్షన్‌ల నమోదు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** యమ పాశంగా ముంచుకొస్తున్న మరో విపత్తు.. ఏ ఎం ఆర్ (ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్)... ఇదెప్పుడో భవిష్యత్‌లో జరిగే ఉపద్రవం కాదని, ఇది ప్రస్తుతం ప్రతీ హాస్పటల్‌లో ప్రతీ ఇంట్లో చాపకింద నీరులా ఉన్న విపత్తు అని, ఇది కరోనా ని మించిన మరో పాండమిక్. వైద్యనిపుణులు సూచించిన మేరకు ప్రస్తుతం దేశంలో ప్రతీ యేటా 41వేల డ్రగ్ రెసిస్టెన్స్ ఇన్ఫెక్షన్‌లు నమోదవుతున్నాయని, ప్రతీ ఆరు ఇన్ఫెక్షన్‌లలో ఒక ఇన్ఫెక్షన్ సాధారణ ఆంటిబయోటిక్స్ కు లొంగడం లేదని, చివరిదశలో వాడాల్సిన మందులు సైతం పనిచేయలేని పరిస్థితి నెలకొనడంతో వైద్యులు అయోమయానికి గురవుతున్నట్లు సమాచారం. కాగా, ఇదంతాకూడా స్వయంకృపారాధమే అని నిపుణులు

# ఇసుక లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఘటనలో ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు
- ఇద్దరి డ్రైవర్ల నిర్లక్ష్యం.. పలువురి కుటుంబాల్లో విషాదం



3లో..

## ప"రేషన్" కిలాడిలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మొదలైన సమాచారం ఉంటుంది. ఇది జాతీయ ఆహార భద్రతా చట్టం,2013 కింద సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందడానికి వినియోగించబడుతుంది.

**అక్రమార్కులకు వరంగా మారిన ఆహార భద్రత కూపన్ల విక్రయాలు..**

పలు పథకాలకు ఆహార భద్రత కార్డు ప్రామాణికంగా నిలిచింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఒక్క పథకం అర్హులకు చేరాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేశారు.ఈ క్రమంలో కొన్ని సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన పేద ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో రేషన్ కార్డుకు అర్హత పొందారు.ఈ వ్యవహారంను సొమ్ము చేసుకునేందుకు కొందరు ప్రైవేటు వ్యక్తులు ములుగు జిల్లాలోని కొందరు రేషన్ డీలర్లతో కుమ్మక్కై ఒక్కొక్క ఆహార భద్రత కార్డు కూపన్ ను సుమారు పది రూపాయలకు విక్రయించారని తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల నుంచి పది రూపాయలకు ఆహార భద్రత కార్డు కూపన్ ను కొనుగోలు చేసిన రేషన్ డీలర్ తన పరిధిలో ఉన్న లబ్ధిదారులకు వారి స్తోమతను బట్టి 30 రూపాయల నుండి 50 రూపాయల వరకు విక్రయించినట్లు సమాచారం.

**అధికారికంగా ఆహార భద్రత కార్డులు అందజేయని రాష్ట్ర ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ఆహార భద్రత కూపన్లు జారీ చేయలేదు. కొందరు రేషన్ డీలర్లు ఓ ప్రింటింగ్ ప్రెస్ యజమానితో కుమ్మక్కై చట్ట వ్యతిరేకంగా ఆహార భద్రత నమూనా కూపన్లు ముద్రించి ములుగు జిల్లాలో తెరచాటుగా రేషన్ లబ్ధిదారులకు 50 రూపాయల చొప్పున అమ్ముతున్నారు. ఈ ఆహార భద్రత నమూనా కూపన్ల విక్రయాల దందాలో కొందరు ప్రైవేటు వ్యక్తులు రెండు నెలల నుంచి జిల్లాలో ఉన్న రేషన్ డీలర్లతో కుమ్మక్కై పెద్ద ఎత్తున ఈ దందా నడిపించినట్లు సమాచారం.సంబంధిత శాఖ అధికారుల క్షేత్రస్థాయిలో దృష్టి సారించకపోవడంతో ఈ వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని ప్రజల నుండి ఆరోపణలు ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ డీలర్లు ఆహార భద్రత కూపన్ కలిగిన వారికి బియ్యం ఇవ్వాలి.ఈ నేపథ్యంలో బియ్యం తీసుకుపోవడానికి వచ్చిన వ్యక్తి కి ఆహారభద్రత కూపన్ మీకు ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి వచ్చిందని ఇష్టానుసారంగా జిల్లాల్లో రేషన్ డీలర్లు కూపన్ తీసుకోవాలని, ఆహార భద్రత కార్డు ఉన్నవారిని తీసుకోవాలని అనడంతో ప్రభుత్వం ఎక్కడ కూడా ఆహార భద్రత కూపన్లు ప్రారంభించలేదని,కూపన్లు ఇస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని,ఇవి ఎక్కడి అని గోవిందరావుపేట మండలం పసర గ్రామపంచాయతీలో ఒక రేషన్ డీలర్ తో వాగ్వివాదం జరిగిందని విశ్వసనీయ సమాచారం. ఇంత జరిగిన శాఖపరమైన చర్యలు చేపడుతామని చెప్పిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేసినట్టు కనపడటం లేదని ప్రజలు అంటున్నారు.మంగపేట మండలంలో గడచిన ఖరీఫ్ సీజన్లో ఓ ధాన్యం లారీ విషయంలో ఓ అధికారి చేతులు తడుపుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

**మొద్దు నిద్రలో సివిల్ సప్లై శాఖ...**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆహార భద్రత కార్డుల జారీతో పేద ప్రజలు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు.కొన్ని సంవత్సరాలుగా అర్హులైన లబ్ధిదారులు ఆహార భద్రత కార్డు లేక అనేక పథకాలకు దూరంగా ఉన్నారు. కానీ మంగపేటలో కొంతమంది వ్యాపారస్తులు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తూ సమాజంలో అత్యంత ఉన్న స్థాయి వ్యక్తులుగా చలామణి అవుతూ సివిల్ సప్లై అధికారుల అండతో పేదల బియ్యాన్ని బొక్కుతున్నారు.ఈ తతంగం అంతా బహిరంగంగానే జరుగుతున్న సివిల్ సప్లై శాఖ మొద్దని నిద్రలో ఉన్నదా... అనే ప్రజలు ప్రశ్నకు సంబంధిత శాఖ చేపట్టే చర్యలే సమాధానం కానుంది.

## కౌన్ బనేగా.... కాంగ్రెస్ ప్రెసిడెంట్....?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రకాష్‌రెడ్డి, గాజర్ల అశోక్,ఆర్ఎన్ఆర్, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, చల్లూరి మధు, దేవన్, వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, చల్ల తిరుపతిరెడ్డి,ఇనుగా వెంకట్‌రెడ్డి, ఐత రాజిరెడ్డి, గద్దె సమ్మిరెడ్డిల పేరు ప్రధానం వినిపిస్తోంది. వీరితో పాటు చాలా మంది అధ్యక్షపదవి కోసం ఆశపడుతున్నట్లు సమాచారం.

**గండ్ర వర్గంకు పదవి దక్కేన**

భూపాలపల్లి డీసీసీ అధ్యక్షపదవి కోసం భూపాలపల్లి నియోజకవర్గ నేతలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. జిల్లా నుంచి మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతుండటం కుడా భూపాలపల్లి నియోజకవర్గం నేతలకు ఒకింత కలవరంకు గురిచేస్తోంది. ఇప్పటి వరకు జిల్లాకు వరించిన రెండు పదవులు ట్రేడ్‌యూనియన్ కార్పోరేషన్ చైర్మెన్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ పదవులు మంథని నియోజకవర్గం నేతలకు దక్కడంతో డీసీసీ అయిన భూపాలపల్లి ప్రాంతంకు దక్కుతుందో లేక మినిస్టర్ కోటాలో మంథనికి వెళ్తుందో అని భూపాలపల్లి నేతలు కలవరపడుతున్నట్లు సమాచారం. మరోవైపు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉండటంతో పాటు జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కుడా మంచి దోస్తాన్ ఉండటం వంటి కారణాలను భూపాలపల్లికే డీసీసీ దక్కుతుందని భూపాలపల్లి నియోజకవర్గ నేతలు చర్చించుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు జిల్లా కేంద్రాల్లోని ఎమ్మెల్యేలకే డీసీసీ పదవి అనే ప్రచారం గాంధీభవన్‌లో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి దక్కే అవకాశం ఉంది.

**అనుభవానిక లేక.... యువ రక్తానిక....**

కాంగ్రెస్ అధ్యక్ష పదవి బరిలో ఉన్న వారిలో అనుభవజ్ఞులైన నేతలతో పాటు నేటి తరం యువనేతలు పోటిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని యువరక్తంతో సన్నద్దం చేస్తామంటూ ఆపార్టీ నేత రాహుల్‌గాంధీ పదేపదే ప్రచారం చేస్తున్న నినాదంను అమలులోకి తెచ్చేలా టీపీసీసీ యువనేతలను అధ్యక్ష బరిలో నిలిచేలా ప్రోత్సహించినట్లు సమాచారం. అందుకు తగ్గట్టుగా సీనియర్ నేతలతో పాటు పలువురు యువనేతలు అధ్యక్ష పదవి కోసం నామినేషన్ ధాఖాలు చేశారు. పార్టీలో ఎన్నో యేండ్ల నుంచి ఉన్న వారు సైతం తమకే అవకాశం వస్తుందనే ఆశతో ఉన్నారు. వీరితో పాటు 2023 అసెంబ్లీ ఎన్నికల సమీకరణల్లో భాగంగా పార్టీలో చేరిన మరికొంత మంది తమకే పదవి దక్కుతుందని ఆశలో ఉన్నారు. పార్టీలో చాలా కాలంగా ఉన్న చల్లూరి మధులాంటి వాళ్లు పదవి తమకే దక్కుతుందనే సమీకరణాల్లో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీ గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన ఆర్ఎన్ఆర్, గాజర్ల అశోక్ వంటి నేతలు పార్టీ తమకే డీసీసీ పీఠం కట్టాబెట్టి సముచిత గౌరవం ఇస్తుందనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. వీరితో పాటు ఎమ్మెల్యే గండ్ర ముఖ్య అనుచరునిగా ఉన్న పిప్పల రాజేందర్ ఈసారి డీసీసీ అధ్యక్ష పదవి దక్కుతుందనే టాక్ పార్టీలో వినిపిస్తున్నట్లు సమాచారం. భూపాలపల్లి మునిసిపాలిటీలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం కుడా పిప్పాలకు మరో అడ్వాంటేజ్. గండ్ర మరో అనుచరుడు అప్పం కిషన్ కుడా అధక్ష పదవి కోసం గట్టిగానే పట్టుబడుతున్నట్లు సమాచారం. కిషన్‌కు గతంలో వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన అనుభవం, కాంగ్రెస్‌లో వీలినం అయిన వైఎస్ షర్మిల అనుచరునిగా ఉన్న కిషన్‌కు షర్మిల కోటాలో పదవి దక్కుతుందనే టాక్ నడుస్తోంది. వీరితో పాటు ఎన్ఎస్‌యుఐ నేతగా చాన్నాళ్లుగా పార్టీలో ఉన్న దేవన్ కుడా డీసీసీ పదవికోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం

**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ప్రచారం చేసిన డీసీసీ ఆశావాహులు**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవి కోసం పోటిపడుతున్న నేతల్లో చాలా మంది ఇటీవల ఎన్నికలు జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆపార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ తరుపున విస్తృతంగా ప్రచారం చేశారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మంత్రి శ్రీధర్‌బాబు నిర్వహించిన ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. ప్రచారంతో పాల్గొనడం... ఒక ఎత్తు అయితే ఆపార్టీ ముఖ్యనేతల కంట్లో పడోచ్చనే ఉద్దేశ్యంతో ఉత్సహాంగా ప్రచారం చేసినట్లు సమాచారం. తద్వారా రానున్న డీసీసీ ఎన్నికల్లో ముఖ్యనేతల పరిచయాలు ఉపయోగపడుతాయే ఆలోచన చేసినట్లు తెలిసింది. మరి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీ గెలుపొందడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ సిద్దం అవుతున్న తరుణంలో డీసీసీలను నియమించి వెళ్లుందో లేక... స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల తరువాత డీసీసీ ఎన్నిక ఉంటుందో చూడాలి.

## భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**అర్హుల దరఖాస్తులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన చేయాలి**

**ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి**

**కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:**

భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ ) పి.శ్రీనివా స్ రెడ్డి రెవెన్యూ అధికారులను కోరారు.కామేపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆది వారం సందర్శించారు.ఈ సందర్భంగా సాదా బైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులపై తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల,గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షి ంచారు.సూచ నలు చేశారు.అనంతరం మాట్లాడుతూ భూ సమస్యలపై ఎంత మాత్రమూ నిర్ల క్ష ్యం వహించవద్దని అన్నారు.పెండింగ్ దరఖా స్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కోరారు.అనర్హుల దరఖా స్తులను స్క్రూటీన్లో తిరస్కరించాలని అన్నారు.అర్హుల దరఖాస్తులను క్షేత్రస్థా యిలో తప్పనిసరిగా పరిశీలన చేయాలని కోరారు.




## యమపాశం... "ఏఎంఆర్"

**(మొదటి పేజీ తరువాయి..)**

వెల్లడిస్తున్నారు. ఇకనైనా జాగ్రత్తపడకపోతే ఇక మరణమృదంగమేనని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

**- అసలు ఏ.ఎం.ఆర్ (ఆంటీ మైక్రోబయల్ రెసిసిస్టెన్స్) అంటేఏమిటీ...?**

మన శరీరం తరచూ ఎన్నోరకాల ఇన్ఫెక్షన్‌లకు గురవుతూనే ఉంటుంది... ఇందులో కొన్ని సాధారణమైనవి, ప్రాణాలకు ఎలాంటి హాని కలిగించని ఇన్ఫెక్షన్‌లే ఉంటాయి.. అలాగే మన శరీరంలో ప్రోబయోటిక్స్ రూపంలో శరీరానికి రక్షణకలిపించే సూక్ష్మజీవులు కూడా ఉంటాయి. వీటితోపాటు మనశరీరంలో సహజంగా, వాక్సిన్ రూపంలో తీసుకున్న రోగనిరోధక శక్తి తరచు మనశరీరాన్ని ప్రాణంతక వ్యాధులనుండి రక్షిస్తూనే ఉంటాయి.అయితే కొన్నిరకాల సూక్ష్మజీవులను ఎదుర్కొనడానికి మన రోగనిరోధక శక్తికి సమయం పడుతుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తిలో రోగనిరోధక శక్తీ బలంగాఉండి నిరంతరం రక్షణ కల్పిస్తూనే ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితిల్లో రోగనిరోధక శక్తితో పాటుగా ప్రాణాపాయ పరిస్థితులు అధిగమించేందుకు కొన్ని రకాల ఔషధాలు అవసరం ఉంటుంది. వాటినే ఆంటిబయోటిక్స్/ ఆంటీ మైక్రోబియల్స్ అంటారు.కొన్ని శతబ్దాలనుండి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన పెన్సిలిన్ వంటి మందులు ప్రస్తుతం నిరూపయోగంగా మారిపోయాయి.ప్రస్తుత కాలంలో ఎన్నో పరిశోధనలు జరిపి అత్యంత సురక్షితమైన/ శక్తివంతమైన అడ్వాన్సడ్ అంటిమైక్రోబియల్ ఔషధాలు అందుబాటులో ఉన్నపటికీ ఒక క్రమబద్దీకరణ, వైద్యనిపుణుల సలహాలేకుండా ప్రతీ చిన్న రోగలక్షణాలకు ఎలాంటి ఆగాహన లేకుండా వ్యాధి కారకాలను గుర్తించకుండా కేవలం బయిటికి కనపడే లక్షణాల ఆధారంగా అరకొర జ్ఞానంతో అత్యవసర, ప్రాణాపాయ స్థితిలో, చివరి దశలో వాడాల్సిన మందులను కూడా ప్రారంభదశలో, అవసరము లేకున్నా వాడడంవల్ల క్రమంగా శరీరంలో ఉండే ఇతరవ్యాధి కారకక్రిములు ఆయా ఔషధాలకు నిరోధకతను ఏర్పరుచుకుని మరింత దృడంగామారి అధిక మోతాదులో మందులు వాడాల్సిన పరిస్థితి. ఇంకొన్ని సందర్భాల్లో అవి పనిచేయకపోవడం వల్ల వైద్యలు కొత్తరకం మందుల కోసం పరుగేత్తాల్సిరావడం మిక్సడ్ ఆంటిబయోటిక్స్‌ని వాడాల్సిరావడం, మరికొన్ని సందర్భలో మందులు పనిచేయక ప్రాణాలు కోల్పోవడం తప్ప మరొక మార్గం లేకుండా పోయింది. సాధారణ జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలకు తొందరపాటుగా ఆంటిబయోటిక్స్ వాడటం, చిన్న చిన్న చర్మసంబంధ రోగాలకు నివారణ చర్యలు తీస్కోకుండా ఆంటీఫంగల్ మందులను ఇష్టానుసారంగా రోజులకొద్దీ వాడటంవల్ల క్రమంగా ఆమందులకు నిరోధకత పెరిగి ఇతర అత్యవసర ప్రాణాపాయ పరిస్థితుల్లో ముఖ్యంగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, మూత్ర జననేంద్రియ ఇన్ఫెక్షన్లకు, ఆపరేషన్స్, డెలివరీ, బాలింతలు, చంటి పిల్లలో వచ్చేరోగాలను నయం చేయడంలో విఫలం అవ్వాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.ప్రత్యేక సందర్భాల్లో అత్యంత కచ్చితంగా పనిచేసే, తక్కువ ధరలో లభించే అమోక్సిసిల్లిన్, అజిత్రూమైసిన్, సెఫిక్సిమ్, సిప్రూఫ్లోక్సిసిన్, పెన్సిలిన్, ఫ్లూకెనాజోల్ వంటి మందులు ప్రస్తుతం నిర్వీర్యంగా మారి సరోకొత్త, అడ్వాన్సడ్ మందులను వేలరూపాయలు వెచ్చించి వైద్యం పొందినా కూడా సరైన పరిష్కారం దొరక్క ప్రజలు, వైద్యులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఇందుకు ముఖ్యకారణం మనమే. విచ్చలవిడిగా అంటి మైక్రోబియల్ మందుల వాడకమే అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**- మనకున్న మార్గం ఏమిటి...?**

అనవసరంగా ఆంటిమైక్రోబియల్ మందుల వాడకం తగ్గించడం,వైద్యుల/ నిపుణులు సలహాతో అవసరము ఉంటేనే మందులు వాడటం,వైద్యుడు నిర్ణయించిన మోతాదు, ఇచ్చిన ప్రెస్క్రిప్షన్ ప్రకారంగా మందులు వాడటం, వ్యాధుల సంక్రమణ జరుగకుండా పరిశుభ్రత నియమాలు పాటించడం.రోగ నిరోధకతపెంచే చర్యలు, బలవర్ధకమైన ఆహరపదార్థాలు, యోగ, సరైన నిద్ర, వంటి ఆరోగ్య సంరక్షణ చర్యలు తీస్కోవడం. ముఖ్యంగా పసిపిల్లలు, పిల్లలు, యువత, మహిళలు అనవసర మందులవాడకంలో క్రమశిక్షణ పాటించినట్లయితే భవిష్యత్ యువతరాన్ని దృఢమైనా, ఆరోగ్యవంతమైనా భారత సంతతిని వృద్ధి చేయవచ్చు.ఆంటీ బయోటిక్స్ ఇతర డ్రగ్స్‌వాడకంపై సమాజంలో అవగాహన పెంచాల్సిన బాధ్యత ప్రతీ ఆరోగ్య సంరక్షకుడు ఒక బాధ్యతగా తీకోవాలి. తధనుగుణంగా ప్రభుత్వం, వైద్యఆరోగ్య శాఖ తగిన చర్యలు తీస్కుంటూ ప్రజారోగ్యంపట్ల సరైన చర్యలు చేపడితేనే మరో పాండమిక్ నుండి తప్పించుకునే అవకాశం ఉంటుంది.

# ఇసుక లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**- ఘటనలో ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు**

**- ఇద్దరి డ్రైవర్ల నిర్లక్ష్యం.. పలువురి కుటుంబాల్లో విషాదం**

**- ఇష్టారాజ్యంగా పార్కింగ్‌చేస్తున్న ఇసుకలారీలు**

**- డ్రైవర్ అప్రమత్తంగా లేకపోవడంవల్లే ఘోరప్రమాదం**

రఘునాథపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త :



ఇద్దరు డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు విఘతజీవులుకాగా పలువురు గాయాలపాలై కొట్టుమిట్టాడుతున్నారు. ఇసుక లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా రోడ్డుపై లారిని నిలిపివేయగా బస్సు డ్రైవర్ కూడా నిర్లక్ష్యంతో ఎదురుగా ఉన్న లారీని గమనించకుండా లారీని వెనుకనుంచి ఢీకొని సంఘటనకు బాధ్యులుగా మిగిలిపోయారు. వీరి ఇరువురి నిర్లక్ష్యం కారణంగా పలువురి కుటుంబాల్లో విషాదాన్ని నెలకొల్పిందీ సంఘటన...... తాండూరు, వికారాబాద్ ఆర్టీసీ బస్సు ప్రమాదాన్ని ప్రజలు మరువకముందే హన్మకొండ-హైదరాబాద్ 163జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు వెళ్లుతున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు ఆర్‌టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆగి ఉన్న ఇసుకలారీని వేగంగా వెళ్లి ఢీకొంది. ఈ ఘోర ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతిచెందగా, మరో ఆరుగురికి గాయాలైన సంఘటన



ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంటకు రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... వరంగల్ డిపో చెందిన టీజీ 03 జెడ్ 0046 నెంబర్ గల ఆర్టీసీ రాజధాని ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ వైపు వెళ్తున్న క్రమంలో రఘునాథపల్లి మండలం నిడిగొండ బ్రిడ్జి దగ్గర జాతీయ రహదారి పక్కన లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నిలిపిన టీజీ 07 యుకె 5469నంబరుగల ఇసుకలారిని ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం, అప్రమత్తంగా లేకపోవడం వల్ల ఆగిఉన్న ఇసుక లారీని గమనించక వేగంగావెళ్లి వెనుకనుండి ఢీకొట్టింది. దింతో బస్సులో ఎడమభాగం ముందు సిట్లో కుర్చున్న ఇద్దరు ప్రయాణికులు హైదరాబాద్ దోమల్ గూడకు చెందిన పులుమాటి ఓం ప్రకాష్ (75), హన్మకొండ బాలసముద్రానికి చెందిన నవజీత్



సింగ్ (52) మృతి చెందగా, మరో ఆరుగురు ప్రయాణికులు స్వరాజ్యలక్ష్మీ, గుర్రపు రవికిరణ్, నందకిషోర్, మురళీకృష్ణ, జి.ప్రవీణ్, హర్షవర్ధన్ గాయాలపాలయ్యారు. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను చికిత్సనిమిత్తం 108అంబులెన్సులో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో బస్సులో హైదరాబాద్ దోమల్ గూడకు చెందిన పులుమాటి ఓం ప్రకాష్ (75) ఘటనలో అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు హన్మకొండ బాలసముద్రానికి చెందిన నవజీత్ సింగ్ (52) తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతుండగా పోలీసులు 1033 అంబులెన్స్ వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా తెల్లవారు జామున చికిత్సపొందుతూ మృతి చెందాడు. బస్సులో మొత్తం 16మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ సంఘటనపై మృతుడు నవజీత్ సింగ్ భార్య దల్బీర్ కౌర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు.

**- ఇష్టారాజ్యంగా ఇసుకలారీల పార్కింగ్‌లు..:**
**- బస్సులో ప్రయాణం చేయాలంటే**



**జంకుతున్న ప్రజలు**

వరుసగా ఆర్‌టీసీ బస్సు సంఘటనలు జరుగుతుండడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలంటేనే ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు జంకుతున్నారు. ఇదిలా ఉంటే హనుమకొండ -హైదరాబాద్ (163) జాతీయ రహదారిపై గోవర్ధనగిరి దర్గాదగ్గర, వెంకటాయపాలెం టోల్‌గేట్ దగ్గర నుండి నిడిగొండ వరకు ఎక్కడ బడితే అక్కడ ఇష్టరాజ్యంగా ఇసుకలారీలు పార్కింగ్ చేయడం వల్లనే ఇలాంటి ప్రమాదాలకు జరుగుతున్నాయని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ముున్ముందు ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా సంబంధిత పోలీస్‌శాఖ అధికారులు దృష్టిసారించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కారేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త

సింగరేణి మండలం సూర్య తండా గ్రామపంచాయతీ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు దాడి చేసి 23,500 నగదు మూడు సెల్ ఫోన్లు బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సూర్యా తండా సమీపంలో పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందడంతో కారేపల్లి ఎస్ఐ గోపి సిబ్బంది తో కలసి పేకాట స్థావరంపై దాడిచేశారు. పేకాట ఆడుతున్న వారినుంచి రూ.23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అయ్యప్ప హోమగుండం, పడిపూజ విజయవంతం



కామేపల్లి,నవంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ, హోమగుండం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పిప్పళ్ల శ్రీను గురు స్వామి,యర్రబోయిన ప్రభాకర్ గురు స్వామి, కొమ్ము రామారావు గురుస్వామి లు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు.హోమగుం డం,పడిపూజ కార్యక్రమానికి సహకరించి న దాతలకు,విజయవంతం చేసిన దీక్ష స్వాములకు,భక్తులకు వారు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తుల పరిశీలనలో జాప్యంచేయవద్దు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



కారేపల్లి,నవంబర్16, ప్రభాతవార్త:

ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ రైతులు దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా లకు సంబంధించి పరిశీలించడంలో ఆలస్యం చేయవద్దని రెవెన్యూ శాఖ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.సాదా బైనామా, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను ఆయన పరిశీలించారు.భూమి పట్టాల కోసం రైతులు సమర్పించిన దరఖాస్తులను త్వరితగతిపరిశీలించి,డాక్యుమెంట్స్ ను బట్టి



ఆమోదించాలని ఆదేశించారు. రైతులకు సేవలు అందించడంలో ఎక్కడ రాజీ పడకుండా సకాలంలోనే సమస్యలను పరిష్కరించాలని,ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్,ఆర్ఐ శుభకామేశ్వరిదేవి,సీనియర్ అసిస్టెంట్ పాషా,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బిర్సా ముండా సేవలు చరిత్రలో చెరగనివి

కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

భగవాన్ బిర్సా ముండా 150 వ,జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఆదివారం నిర్వహించిన గిరిజన గౌరవ దినోత్సవ మహా శోభాయా త్రలో టిఎసి హైదరాబాద్ సభ్యులు,గిరిజ న మోర్చా రాష్ట్ర నాయకులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు పాల్గొన్నారు.కేంద్ర మహిళా భివృద్ధి,శిశు సంక్షేమ శాఖ సహాయ మం త్రి సావిత్రి ఠాకూర్,బిజెపి రాష్ట్ర అధ్యక్షు లు నరపరాజు రామచందర్ రావు,ఎమ్మె ల్సీ అంజిరెడ్డి,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు,ఖైరతాబాద్ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు రామ చంద్ర రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వీరేందర్ గౌడ్,గౌతమ్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పరెడ్డి,కృష్ణ మోహన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాష్ట్ర పదాధికారులు,ఆదివాసి గిరిజన విద్యార్థి



సంఘాల నాయకులు తదితరులు పాల్గొ ని భగవాన్ బిర్సా ముండా సేవలను కొని యాడారు.ఈ సందర్భంగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి ఆగడాలకు అరికడుతూ ఆదివాసి గిరిజ నుల హక్కుల కోసం భగవాన్ బిర్సా ముం డా చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త స్ఫూర్తిని నింపింది అన్నారు.అతి చిన్న వయసులోనే జాతి కోసం ప్రాణాలర్పించిన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చరిత్ర మరచిన వీరుల నిజమైన చరిత్రను వెలికితీసి వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గిరిజన సమా జం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు.

# కాటారం వార్త

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు కృషి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు**

**కాటారంలో అంతర్గత సీసీ రోడ్ల పనులు ప్రారంభం**

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగూడెంలో సీఆర్ఆర్ నిధుల ద్వారా 10 లక్షలతో సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయం చైర్మన్ కోట రాజబాపు మాట్లాడుతూ.. నిధులను కేటాయించినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలియజేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో అంతర్గత రోడ్లు పూర్తి చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, చీమల రాజు, జాడి రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బొడ్డు రాజశేఖర్, డోంగిరి రవి, డోంగిరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రంధాలయ చైర్మన్

మహదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని గంగపుత్ర వీధిలో సెతారాశి సుధారాణి రాజబాబు ప్రథమ పుత్రిక స్పందన శ్రీనివాస్ వివాహానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్నట్కు అశోక్, ఆర్.ఎం.పి సంఘం మండల అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త



కాటారం మండలం మద్దుల పల్లి ఎల్ జీ గార్డెన్ లో చీర్ల తిరుపతి రెడ్డి పుత్రుడు రాజశేఖర్ రెడ్డి – శ్రీజ రెడ్డి వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జక్కు రాకేష్, రామిళ్ళ కిరణ్, తోట జనార్ధన్, ఊర వెంకటేశ్వరరావు, పంతకాని సడవలి, బుర్ర లక్ష్మణ్, జక్కు శ్రావణ్, మంతెన చిరంజీవి, బాలరాజు, ఉప్పు సంతోష్, గాజుల విక్రం, కామీడీ ప్రమోద్, దుర్గారావు, అజ్మీర దేవా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అరూరి

నవంబర్16 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధిలోని రాంపేట గ్రామానికి చెందిన ఎర్రబోయిన రాజేశ్వరి రాజు యాదవ్, కూతురు వందన సుమన్ వివాహ మహోత్సవ వేడుకలో. పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ .



## ఎస్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వేటర్లు తక్షణమే పంపిణీ చేయాలి**

**సభ్యత్వ నమోదులో పాల్గొన్న కుమ్మరి రాజు**

మహాదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త



మహదేవ పూర్ మండలంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్టీ హాస్టల్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడారు. మండలంలోని హాస్టల్ విద్యార్థులకు తక్షణమే రగ్గులు, దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయాలని అన్నారు. చలి తీవ్రత ఎక్కువ ఉన్నందు వల్ల ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు హాట్ వాటర్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని, దాంతో పాటు హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ఉన్నటువంటి బాలికల, బాలుర హాస్టల్స్ లో ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో ఏవైతే రగ్గులు దుప్పట్లు స్వెటర్లు, హాస్టల్ విద్యార్థులకు తక్షణమే పంపిణీ చేయాలని వారు కోరారు.

## తెలంగాణ సర్కిల్ ఆర్గనైజ్ సెక్రటరీగా కుడుదుల కిష్టయ్య

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త



సూర్యాపేటలో జరిగిన ఐదవ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవకు ఎలక్షన్స్ జరిగిన దానిలో తెలంగాణ సర్కిల్ ఆర్గనైజ్ సెక్రెటరీగా కుడుదుల కిష్టయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు కిష్టయ్య రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నా నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తపాల శాఖలో జరుగుతున్న విషయాలపై కులంకుశంగా చర్చించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ గవర్నమెంట్ పెట్టే చట్టాలు ఇప్పటికీ అమలులో ఉన్నవని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకు న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎన్నో సేవలు చే స్తున్న గ్రామీణ సేవకులకు న్యాయం జరగలేదని, జరిగే వరకు పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలిండియా గ్రామీణ డాగ్ సేవక్ ఆల్ ఇండియా కార్యదర్శి పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అవకాశం ఇచ్చినందుకు తోటి గ్రామీణ సేవకులకు అన్నివేళల్లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు కిష్టయ్య తెలిపారు.

## పాలకులు కళ్లు తెరవాలే

**కాటారం సబ్ డివిజన్ కు 500 కోట్ల నిధులు తీసుకురావాలే**

**సమగ్ర అభివృద్ధి జరగాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త



60 ఏళ్లుగా కాటారం సబ్ డివిజన్ రోజురోజుకి వెనుకబాటుతనానికి గురవుతున్నదని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన కాటారంలో మాత్రం గుడిసెలు గుడిసెలుగా మాత్రమే ఉన్నాయి అని, పాలకుల జీవనశైలి మారుతుంది కానీ వారిని గెలిపించిన ప్రజల బ్రతుకులు మాత్రం దారిద్ర రేఖకు దగ్గర అవుతున్నాయని, సబ్ డివిజన్ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని మొదలుకొని గ్రామీణ స్థాయి సామాన్యుని వరకు అసమానతలు అవమానాలతోనే జీవితాలు కొనసాగుతున్నాయని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే సబ్ డివిజన్ లోని ఐదు మండలాల ప్రజల్లో ఆర్థిక సామాజిక రాజకీయ పురోగతిని సాధించాలంటే కాటారం సబ్ డివిజన్ కి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించి, వంద పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం, డిజిటల్ లైబ్రరీస్, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రము, పరిశ్రమలు, నేషనల్ హైవే మొదలుకొని గ్రామీణ స్థాయి వరకు రోడ్ల పునరుద్ధరణ, ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేసి కాటారం సబ్ డివిజన్ అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పాలకుల మీద ఉన్నదని, తక్షణమే పాలకులు కాటారం మీద సవితి తల్లి ప్రేమ చూపకుండా సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధికై నిధులను తీసుకురావాలని, అదేవిధంగా మంత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ కి తరలించి మానవతా దృక్పథాన్ని కనపరిచారనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూన్నట్లు ప్రకటించారు. అధికారులు త్వరతగతిన స్పందించి రోడ్ల పునరుద్ధరణ చేసి, సామాన్యుల ప్రాణాలు కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎందుకంటే మంత్రిగ యాక్సిడెంట్ జరిగిన ప్రతిసారి రాలేరు కాబట్టి అధికారులు మంత్రికి సాయం చేసే విధంగా రోడ్ల పునరుద్ధరణ కార్యక్రమాన్ని తీసుకొని సామాన్యుల ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోకపోతే అధికారుల మీద పాలకుల మీద పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. త్వరలోనే ప్రతిపక్ష పార్టీలను, ప్రజాసంఘాల నాయకులను కలిసి భవిష్యత్తు కార్యచరణని ప్రకటిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు పంతకాని సడవలి, నాయకులు కోర్స్ రాజశేఖర్, గుమ్మడి తిరుపతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం గుడ్డెలుగులపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమలాపురి రాజేశ్వర్ రావు తల్లి నర్సు బాయ్ దశదిన కర్మకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల వివిధ కారణాలతో మరణించిన చల్ పూరి గణేష్, ఏద్దే కొమురయ్య, నల్ల బుచ్చక్క కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, గుడ్డెలుగుల పల్లె బిఆర్ఎస్ గ్రామ పార్టీఅధ్యక్షులు మంద ఈశ్వరయ్య, ముద్దునూరు మాజీ సర్పంచ్ రేవురి సురేందర్ రెడ్డి, దుగ్గొండి మండల బిఆర్ఎస్ యూత్ ఉపధ్యక్షులు మేకల రాజ్ కుమార్‌యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య( 85) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే




ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకొని కొమురయ్య మృతి పట్ల విచార వ్యక్తం చేసి మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్నతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి కొమురయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేసి పరామర్శించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిపీసీసీ సభ్యులు

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోశాల మమతరవి దంపతుల కుమారుడు సాయిగణేష్ రమ్య దంపతుల వివాహ మహోత్సవం ఆదివారం నెక్కొండ రోడ్డులోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరగగా వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక జీవనానికి భగవద్గీత బోధనలు ఎంతో మేలు

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త

భగవద్గీత బోధనలు ప్రపంచ మానవాళి ఆధ్యాత్మిక జీవనానికి ఎంతో మేలు చేస్తాయని త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. ఆదివారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు.త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి



అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి గారు,రజిత, విజయ లలిత, సుమలత ,సుష్మ, హేమలత, ధన్విక్రా రవి, పాపక్క, , వీరస్వామి, నవ్య శ్రీ, స్వరూప ,రేఖ, అనూష హర్ష,ఆర్య వర్ధన్, సంతోష, సుధాకర్, విమల, రామకృష్ణ, కృష్ణ ప్రబోధ, నిరోష, వీరలక్ష్మి శ్రీ, హేమశ్రీ లు పాల్గొన్నారు.

## ఆలయంలో వృద్ధుల భవన నిర్మాణం చేయడం సరికాదు

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం భవన నిర్మాణం చేయడం సరికాదని బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం కోసం భవన నిర్మాణం చేస్తే అడ్డుకొని తీరుతామన్నారు. ఆలయ నిర్మాణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు. ప్రభుత్వ భూమిలో ప్రజల అనుమతి లేకుండా గ్రామసభ ఏర్పాటు చేయకుండా సంక్షేమ సంఘం ను ఎలా నిర్మిస్తారని అన్నారు. వృద్ధుల సంక్షేమ సంఘం కాకుండా సిద్దేశ్వర ఆలయంలోని కల్యాణ మండపాన్ని నిర్మిస్తే బాగుంటుందన్నారు. మండలంలోని పేరుగాంచిన ఈ ఆలయానికి ఎంతో మంది భక్తులు వస్తున్నారన్నారు. వారి సౌకర్యార్థం ఉండాల్సిన ఆలయంలో ఎలాంటి అనుమతి లేని భవనాలు నిర్మించకూడదన్నారు. కాగా వృద్ధుల సంక్షేమ సంఘానికి తాము వ్యతిరేకం కాదని ఇదే భవనాన్ని మరోచోట నిర్మించడం మంచిదన్నారు.

## విద్యార్థినీలు క్రీడారంగంలో రాణించాలి

నల్లబెల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త




విద్యార్థినీలు చదువులతో పాటు క్రీడారంగంలో రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత అన్నారు. ఆదివారం నల్లబెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలను ఒలంపిక్స్ వైపు మల్లించాలనే ఉద్దేశంతో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన కేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ టాలెంట్ జిల్లాస్థాయి పోటీలలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శంకరయ్య నేతృత్వంలో త్రయత్లాన్ గర్ల్స్ అండర్ 14 విభాగంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న హారిక (బంగారు పతకం), మహాలక్ష్మి శ్రీ (వెండి పతకం), అక్షి త (కాంస్య పతకం) వరుసగా ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలను కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు గిన్నారపు బుచ్చన్న అభినందించారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న విజయశ్రీ సయ్యద్ రజాలి

నవంబర్16 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)



63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ వడ్డెర కాలనీలో ఇంద్రమ్మ ఇంటికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి పేదవానికి ఇంద్రమ్మ ఇల్లు అనే వాగ్దానం చేసినట్టుగా ప్రతి ఒక్కరూ సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఆకర్షితులయ్యారు, అడగంగానే ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తున్న స్థానిక శాసనసభులు, నాయిని.రాజేందర్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్,నడునూరి.కుమార్ స్వామి,రాంసింగ్ ముల్కల.రాజు తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలు మూసివేయాలి

### ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ ;



హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పేద విద్యార్థుల దగ్గర్నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఎల్కేజీ యూకేజీకి లక్ష రూపాయల ఫీజులను వసూలు చేస్తు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలి అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఈ విషయంపై హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ వెంటనే స్పందించాలి, లేదంటే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని ఒక ప్రకటనలో తెలియజేశారు.హనుమకొండ నగరంలో నడుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు విద్యా సంస్థలకు కొన్నిటికి గ్రౌండ్ లేదు, షిఫ్టింగ్ పర్మిషన్ లేదు, ఫైర్ సేఫ్టీ లేదు, ఫిట్నెస్ బస్సులు లేవు, సరైన ఫ్యాకల్టీ లేదు, కానీ ఫీజుల పేరుతో పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, లేదంటే హన్మకొండ జిల్లా కేంద్రంలో నగరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మంద శ్రీకాంత్ హెచ్చరించారు.

# భక్తుల విశ్వాసాన్ని ప్రతీకగా అభివృద్ధి : మంత్రి సీతక్క

గడువులోగా అన్ని పనులు పూర్తి చేయడానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు.









**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల విషయంలో అనుకున్న సమయం లోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని, భక్తుల మనో భావాలు దెబ్బ తినకుండా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని పునరుద్ధరిస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బంధువుగా బాధ్యుడిగా వ్యవహరిస్తూ అమ్మవార్ల జాతరను విజయవంతం చేయడానికి చొరవ చూపుతున్నారని, అమ్మవార్ల కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడమే కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారంలో పాటు పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేస్తున్నామని, అన్ని అభివృద్ధి కార్య క్రమాలను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రానున్న మేడారం జాతర సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం నుండి తాడ్వాయి మండల కేంద్రం వరకు పలు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతోపాటు వారికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భక్తి, శ్రద్ధ, బాధ్యతతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నామని ఎన్ని కోట్ల మంది భక్తులు వచ్చిన ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఈ ఓ వీరస్వామి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పుస్తక ఆవిష్కరణ సభ పోస్టర్

సిపిఐ( ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి

అంబటి చిరంజీవి

**నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్ 16** నకిరేకల్ పట్టణ కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద సిపిఐ( ఎం .ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం సీపీ రెడ్డి సభ పోస్టులను ఆవిష్కరించారు. భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా సీపీ రెడ్డి రాసిన కొన్ని ముఖ్యమైన రచనలను పుస్తకంగా ముద్రించి నవంబర్ 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సీపీ రెడ్డి 41వ వర్ధంతి పుస్తకం (తెలుసుఇంగ్లిష్) ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నదని, ఈసభ కు సీపీ రెడ్డి అభిమానులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి అంబటిచిరంజీవి పులుపు నిచ్చారు. . ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ..చంద్ర పుల్లారెడ్డి భారత స్వాతంత్రోద్యమ కాలంలో వలస రాజ్య పాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను పోరాటాలవైపు కదిలించాడు . దేశం సంపూర్ణ స్వతంత్ర్యం సాదించాలంటే స్వాతంత్రోద్యమానికి కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వం వహించాలని భావించి ఉన్నత చదువును వదులుకొని ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడని అన్నారు. 1952లో నందికొట్కూరు శాసనసభ్యులు గా ఎన్నికై అనేక అనేక పోరాటాలు నిర్మించాడని పార్టీ పిలుపుమేరకు పదవికి రాజీనామా చేసి భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడు. సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన మితవాద రివిజనిస్ట్ సిద్ధాంతాన్ని ఎండగట్టి విప్లవకారులు భారత విప్లవోద్యమ నిర్మానానికి పూనుకున్నారని అన్నారు. నగ్జల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రతిఘటన పోరాటాలను నిర్మించాడని కొనియాడారు. భారత దేశంలో నూతన ప్రజాస్వామిక విజయవంతం చేయడానికి, పురోగమింప చేయడానికి చంద్ర పుల్లారెడ్డి తన జీవితకాలామంత పని చేశాడు. సీపీ రెడ్డి ద్వారా విప్లవ సైద్ధాంతిక అవగాహనను, ఆయన సహసోపేతమైన ఆచరణను మనం నేర్చుకోవాలని అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన ముఖ్యమైన రచనలను సీపీఐ (యం యల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తెలుగు, ఇంగ్లిష్ అనువాదాలతో పుస్తకాలు తీసుకొస్తుందని, ఈ పుస్తక ఆవిష్కరణ సభను ఈనెల 19న హైదరాబాద్ లోని సుదరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వహించడం జరుగుతుందని విప్లవ శ్రేణులు, సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం (తి.రీలీ) జిల్లా కోశాధికారి గజ్జి రవి, పి. వై.ఎల్ జిల్లా అధ్యక్షులు మామిదోజూ వెంకటేశ్వర్లు, తి.రీలీ నాయకులు పుట్ట సత్యం, ఐ యఫ్ టీ యూ నాయకులు మామిడి ఎల్లయ్య, బి.యం.ఎస్ కన్వీనర్ చెడిపల్లి కాశీరాం, బీసీపీ జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య, గుత్తావెంకటరెడ్డి, గిరి వెంకన్న, మరయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు



# వయోవృద్ధుల అవసరాలను గుర్తించాలి

**చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలం లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం స్థానిక మున్సి పాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో 11 శాతం ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలు వీరికి పెన్షన్తో పాటు వారి యొక్క ఇబ్బందు లను వారి యొక్క అవసరాలు గుర్తిస్తూ తిరిగి ఎంతో ప్రాముఖ్యత నివాసం ఉందని వీరి కోసం తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ని సమర్థంగా అమలు చేయాల్సి న అవసరం ఉన్నదని సానుభూతితో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు పామనగుండ్ల ము, ముత్తిలింగం, జిల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# అమాత్యుల సహకారంతో జిల్లా అభివృద్ధి : మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేదతీరే అవకాశం ఉందని, తల్లికి తలవంచనిదే భక్తులు ముందు కదలరని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద 45 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందు సాగుతారని జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం భక్తులు సేద తీర్చడానికి అనేక స్థలాలు ఉన్నాయని, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికి నిధులు సరిపోను పక్షంలో అదనపు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా కలశ స్థాపన మహోత్సవం

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కట్టంగూర్

**కట్టంగూర్, నవంబర్ 16, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మండల పూజా మహోత్సవ ఆరంభం సందర్భంగా ఆదివారం మహా కలశ స్థాపన పూజా కార్యక్రమాలు వందలాదిమంది అయ్యప్ప మాలధారులు భక్తుల నామస్మరణల మధ్య వైభవంగా జరిగింది. ప్రఖ్యాత ధర్మశాస్త్ర ఆలయమైన శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ సాంప్రదాయం అనుసరిస్తూ ప్రతిఏటా ఆలయంలో నవంబర్ 16 నుండి మండల పూజా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభించి 41 రోజులపాటు నిత్య కలశ పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. మహా కలశ స్థాపన మహోత్సవం ఆరంభం సందర్భంగా తెల్లవారుజామున శ్రీ మహాగణపతి హోమం తో పూజలకు అంకురార్పణ చేశారు. అనంతరం 18 కళాశాల పూజ నిర్వహించి అయ్యప్ప మాలధారులు కలశాలను అత్యంత పవిత్రంగా భావించి తలపై పెట్టుకుని ఆలయం చుట్టూ అయ్యప్ప నామస్మరణలు భజనలతో ప్రదక్షి ణలు చేశారు. అనంతరం మూల విరాట్కు కు కలశాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వందలాది మంది అయ్యప్ప మాలదారులతోపాటు వారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజారి శ్రీ కొటారు సత్యనారాయణశర్మ, రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జె ల్లా ముత్తిలింగయ్య అంజమ్మ దంపతులు, ఆలయ గురు స్వామి పూల స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గాదగోని వెంకన్న గురుస్వామి, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలి

**ప్రభాత వార్త వాజేడు**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వాజేడు మండలం సమావేశం అల్లి అమృత అధ్యక్షతన జగన్నాధపురం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ వంట కార్మికుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష్య ధోరణి అవలంబించడం సరి అయింది కాదు అన్నారు కేంద్ర ప్రభుత్వం కేవలం నెలకు 600 రూపాయలు వేతనం చెల్లిస్తూ చేతులు దులుపుకోవడం ఏం న్యాయము అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పెంచుతామన్న పదివేల రూపాయల వేతనాల పరిస్థితి ఏమిటి అన్నారు, అలాగే వంట కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు మార్కెట్ ధరలకు అనుకూలంగా లేనందున మెనూ సరిగ్గా అమలు చేయడం సాధ్యం కాదు అన్నారు ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా 25 రూపాయలు చెల్లిస్తేనే రెండు కూరలు మూడు కోడిగుడ్లు అందించడం సాధ్యం అవుతుంది అన్నారు అలాగే బిల్లులు వంట బిల్లులు గాని వేతనాలు కోడిగుడ్ల బిల్లులు మొత్తం కూడా కొన్ని నెలలు పెండింగ్లో ఉంటే కార్మికులు ఎలా పనిచేయాలి అన్నారు అదీగాక కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అల్పాహారానికి సంబంధించిన బిల్లులు 9 నెలలుగా ఈ ప్రభుత్వం చెల్లించక పోవడం మూలాన అప్పుల పాలు ఆయన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు,, కనుక కేంద్ర ప్రభుత్వం అలాగే ఈ సమస్య ఎంత జటిలమై ఉన్నదో ఎంత ఇబ్బందికరమైన వాతావరణంలో ఉన్నదో ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు విద్యాసంస్థలు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి ఈ విషయం తెలుసు అయినా నాణ్యమైన భోజనాలు అందించాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు,, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి మధ్యాహ్న భోజన వంట కార్మికులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ సమావేశం లో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షు లుగా మూడే నాగమణి ప్రధాన కార్యదర్శిగా టేకుల సంతోష్ లతోపాటుగా ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్నవారు చిక్కుడుమంగా కోడెపార్వతి వాసం జయమ్మ బొడ్డు నాగసుధ యలం లలిత అడ్డం సరిత అరుణ నాగమ్మ సరోజన సమ్మక్క రాధ తదితరులు పాల్గొన్నారు,



# ఏటూరునాగారం వార్త

## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

### డి ఇఒ సిద్ధార్థ రెడ్డి, తాహసిల్దార్ గిరిబాబు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** తాసిల్దార్ గిరిబాబు ములుగు డీఈవో సిద్ధార్థ రెడ్డి ఆందోళన చేస్తున్న విద్యార్థుల దగ్గరికి చేరుకొని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలపై ఎస్ ఓ, కేర్ టేకర్ ఏఎన్లతో మాట్లాడి వారిని హెచ్చరించారు. విద్యార్థుల భద్రత పట్ల హాస్టల్ సిబ్బంది నిరక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం వాటర్ సప్లై ఎలక్ట్రిసిటీ తదితర సమస్యలపై త్వరలోనే పరిష్కరిస్తామని డిఇఒ తహసిల్దార్ హామీ ఇచ్చారు. విద్యార్థులు ఆరోగ్య సమస్యల కోసం వైద్య చికిత్స పొందడానికి అవసరమైన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేపిస్తామని తెలిపారు. హాస్టల్ లో ఉంటున్న విద్యార్థినిలకు పనుల సక్రమంగా నిర్వహించనట్లయితే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కనీస సౌకర్యాలు లేవని మోడల్ స్కూల్ విద్యార్థుల ధర్నా

### మా సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల డిమాండ్.

### సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తాసిల్దార్ డీఈవోలు హామీ



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థినిలు హాస్టల్లో కనీస సౌకర్యాలు లేవని రోడ్ ఎక్కారు. మోడల్ స్కూల్ కు పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ దగ్గర కూర్చుని నిరసన తెలిపారు. జవహర్ నగర్ మోడల్ స్కూల్ కాలేజీలో ఇంటర్మీడియట్ కి చెందిన 53 మంది విద్యార్థులు హాస్టల్ లో ఉంటున్నారు, హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, వాటర్ సప్లై సరిగా లేదని, ఎలక్ట్రిసిటీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల క్రితం స్కూల్ బ్యాక్ సైడ్ నుండి నలుగురు అబ్బాయిలు హాస్టల్ ను అబ్జర్వ్ చేస్తున్నారని బెదిరిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలుపగా మాకు సెక్యూరిటీ ఉండటం లేదని, అందరూ జ్వరాల బారిన పడి ఇంటికి వెళ్తున్నారని తెలిపారు. నాలుగు నెలలుగా ఏఎన్ఎం లేదని, హాస్టల్లో ఇన్చార్జిలు వార్డెన్ ఎవరు సరిగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందించి మా పాఠశాలకు తగిన భద్రతా సౌకర్యం తోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని నిరసన తెలుపుతూ ధర్నా చేశారు

## మంగపేట మండలంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్,

### గుడుంబా అమ్ముతున్న ముగ్గురిపై కేసు నమోదు .

### ఎస్ఐ టీవీఆర్ సూరి.




**మంగపేట నవంబర్16 ప్రభాతవార్త,** మంగపేట మండలంలో ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండలంలోని బోరు నరసాపురం గ్రామంలో గుడుంబా అమ్ముతున్న భూక్య రవిక కొప్పుల భారతమ్మ చిట్యాల స్వరూప పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. అదే విధముగా కమలాపురం లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇటీవల బస్ ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతుండటంతో బస్ డ్రైవర్ లకు కూడా టెస్టులు నిర్వహించారు. వాహన దారులు మందు తాగి వాహనాలు నడిపితే కేసుకు అవుతాయని హెచ్చరించారు. గుడుంబా తయారీ, అమ్మకాలు నిలిపివేయాలని హెచ్చరించారు.

## భగవాన్ బిర్స ముండా 150 జయంతి సందర్బంగా వాలీబాల్ క్రీడలు ప్రారంభం

**మంగపేట నవంబర్16, ప్రభాతవార్త.**

మంగపేట మండలంలోని లక్ష్మినర్సాపురం గ్రామం లో భగవాన్ బీర్స ముండా 150వ జయంతి జిల్లా క్రీడా కన్వీనర్ సొలం సాయిబాబు ఆధ్వర్యంలో క్రీడాలను ముప్పై రెండు జట్లు ఆటకు వచ్చాయి సందర్భంగా గెలుపు ఓటములు సహజం గెలుపు ఒక్క పునాదిగా అనుకోని గెలిచి బహుమతిని పొందే విదంగా ఆటలు ఆడాలి ప్రారంభించిన కుల సంఘాలు ఆదివాసీ ఎమ్మార్పియస్ జిల్లా మండల నాయకులు హాజరై వాలీబాల్ క్రీడాలని ప్రారంభించినరు మద్దెల అంజయ్య ఆదివాసీ ఉద్యోగుల ప్రధానకార్యదర్శి పోదేం నాగేష్ తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ గుగ్గిళ్ల సురేష్ అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దెల వెంకటేష్



ములుగు జిల్లా కార్యదర్శి కిరణ్ మై భారత బ్లాక్ ములుగు జిల్లా కన్వీనర్ కొమురం పుల్లారావు తుడుందెబ్బ మండల ప్రధానకార్యదర్శి మద్దెల సమ్మక్క రాజేందర్ ఆదివాసీ గాయని రచయిత ఇట్టి కార్యక్రమం లో క్రీడా జిల్లా కన్వీనర్ సొలం సాయిబాబు పిటిలు కొమరం రవి ఇర్ప శ్రవణ్ కొమరం నిరాజ్ అర్జున్ కొమురం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలి

**చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని లోడింగ్ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో ఎస్కే షరీఫ్ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాట చేసే పార్టీ అని అన్నారు. ఖమ్మం బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడిగె సైదులు, మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు గుండాల సత్తయ్య, దేశవోని బాలరాజు, కడగంచి రామలింగయ్య, బాల్ రెడ్డి, బొలుగూరి లింగయ్య, దేవేందర్, అంజయ్య ఉన్నారు.

## కుటుంబ విలువలే సమాజానికి ఆధారం

### మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

### "చేతిలో చెయ్యేసి" పెళ్లి కథల ఆవిష్కరణ సభ



**నల్గొండ టౌన్ నవంబర్ 16, ప్రభాతవార్త:** సమాజానికి మూలం కుటుంబమే అని, కుటుంబం నెలకొల్పిన విలువలే సమాజాన్ని నడిపిస్తాయని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని యూటీఫ్ భవన్లో జరిగిన చేతిలో చెయ్యేసి కథల సంకలనం ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ కుమారుడు నిఖిల్ వివాహం సందర్భంగా వెలువరించిన చేతిలో చెయ్యేసి కథల సంకలనం ఆవిష్కరణ సభకు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. పెరుమాళ్ళ ఆనంద్ ఒక సామాజిక బాధ్యత ఉన్న సాహిత్య కారుడు కనుక తన కుటుంబ ఉత్సవాలను సైతం సాహిత్య ఉత్సవాలుగా మార్చుతున్నారని అభినందించారు. ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో నల్లగొండ కథకు పుట్టినిల్లుగా నిలిచిందని, ఇప్పుడు నల్లగొండ నుండి వినూత్నంగా పెళ్లి నేపథ్యంగా కథలు రావడం శుభ పరిణామమని అన్నారు. మునాసు వెంకట్ మాట్లాడుతూ నల్లగొండ కథా ప్రక్రియలో పునర్వైభవం సాధిస్తుంది అన డానికి చేతిలో చెయ్యేసి కథా సంకలనం ఒక నిదర్శనం అన్నారు. ఈ సంకలనాన్ని సృజన సాహితీ కార్యదర్శి సాగర్ల సత్తయ్య దంపతులకు అంకితం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోమలి కళా సమితి అధ్యక్షులు బక్క పిచ్చయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కవయిత్రి నాగిరెడ్డి అరుణ జ్యోతి, పుస్తక సమీక్షకులుగా ఎంజియూ అధ్యాపకు రాలు సి అనిత కుమారి, డాక్టర్ పొట్ట బత్తుల రామకృష్ణ, బండారు శంకర్, పుస్తక సంపాదకులు శీలం భద్రయ్య షీలా అవిలేను, డాక్టర్ పగడాల నాగేందర్, బైరెడ్డి కృష్ణారెడ్డి, పెందోట సోము, మాదగాని శంకరయ్య, పగిడిపాటి నరసింహ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు


# మహా కృతువుకు వేళాయే నేడు మహా రుద్రయాగం

( పరకాల ప్రభాత వార్త )

భారతీయ వైదిక సంస్కృతిలో యజ్ఞ, యాగాలకు ఎంతో విశిష్ఠత ఉంది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ధార్మిక అభివృద్ధి కోసం యాగాలు చేయడానికి కొందరు పూనుకుంటారు. మునులు, ఋషుల ద్వారా వారసత్వంగా వచ్చిన ధార్మికతను పరిరక్షి ంచడానికి కృషి చేస్తుంటారు. కానీ ఆధునిక కాలంలో లోక కళ్యాణార్థం లోకమంత సుభిక్షంగా ఉండాలని, పచ్చని పంటలు పండాలని, వర్షాలు బాగా కురియాలని, వాతావరణంలో మంచి మార్పులు జరగాలనే లక్ష్యంతో కొందరు యాగాలు చేస్తుంటారు. ఇలాంటి యాగాల్లో సప్తసోమ యాగాలు ఎంతో ఉత్కృష్టమైనవిగా చెబుతుంటారు. వాటిలో చాలా యాగాలు 5నుంచి 12రోజులు చేస్తుంటారు. కానీ అత్యంత నియమ నిష్ఠలతో నాలుగు వేదాలను చదివిన శ్రేష్ఠమైన రుత్వికులచే నిర్వహించబడేదే మహా రుద్ర యాగం యాగం. ఇది పూర్తిగా లోక కల్యాణం కోసం చేసే యాగంగా చెబుతుంటారు. పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో ఈ



మహారుద్ర యాగం జరుగుతుంది.పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భవాని కుంకు మేశ్వర స్వామి ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ యాగం జరగనుంది. మొత్తం 161 హోమ గుండాలు ఏర్పాటు చేయగా.. 32మంది రుత్వికులచే యాగం నిర్వహిస్తున్నారు.లోక కల్యాణార్థమే యాగం...లోక కల్యాణార్థం ఈ మహారుద్ర యాగం నిర్వహిస్తున్నాం. వర్షాలు బాగా కురువాలని, పంటలు బాగా పండాలని, నీరు, ఆహార కొరత లేకుండా ఉండాలని, వాతావరణంలో వష్ణ శక్తి రావాలని, ఆకాశంలో పొగ వ్యాప్తి చెంది కాలుష్యాన్ని నివారించాలని యాగం నిర్వహిస్తున్నాం. ఆవు నెయ్యి, మొదుగు, మేడి, మామాడి, మర్రి, రాగి వంటి ఔషధ విలువలున్న చెట్లతో యాగశాలను నిర్మాణం చేసి నవధాన్యాలతో యాగం చేస్తున్నాం.





## ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

*ధర్మసాగర్ నవంబర్ 16 ( ప్రభాతవార్త)*

:స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని విడుదల చేశారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రిజర్వాయర్ లో 12లక్షల 50వేల చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వార్డు మెంబర్ స్థాయి నుండి మంత్రి వరకు ఎదిగిన నాయకుడు మంత్రి వాకిటి శ్రీహరి అని మత్స్యకారుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన మంత్రి అని మత్స్యకారుల సమస్యలు తెలిసినవాడని అన్నారు.ధర్మసాగర్ రిజర్వాయర్ కు నాలుగు వైపుల నాలుగు కాలువలు ఉన్నాయనీ ఆ కాలువల ద్వారా



చేపలు బయటకు వెళ్లి మత్స్యకారులు నష్టపోతున్నారనీ అన్నారు. కావున కాలువల వద్ద తూముల వద్ద ఐరన్ ఫెన్సింగ్ జాలి ఏర్పాటు చేయాలనీ చేపల పిల్లల పంపిణి కార్యక్రమాన్ని ఆగస్టు చివరి నాటికి ప్రారంభించే విధంగా మంత్రి గారు దృష్టి పెట్టాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ సాయి కుమార్ ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఫిషరీస్ కార్పొరేషన్ కమిషనర్ నిఖిల జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర ఫిషరీస్ శాఖ అధికారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, ముదిరాజ్, గంగపుత్ర కులస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ ను డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేసిన కెసిఆర్

**హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాలను కలిపి మహానగర అభివృద్ధి చేయాలి**

**పజా సంఘాల పాత్రికేయ సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ**

*నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో అధికారం చేపట్టిన కెసిఆర్ వరంగల్ మహా నగరాన్ని డల్లాస్ చేస్తానని నమ్మబలికి ఖల్లాస్ చేసి జిల్లాను అన్ని విధాల విధ్వంసం చేసి అభివృద్ధిని అడ్డుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం బాలసముద్రంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు జిల్లాలుగా చేసి వరంగల్ జిల్లాతో పాటు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి దూరం చేసి ప్రజలను రాజకీయంగా, సామాజికంగా అనైక్యతకు గురి చేసి ధ్వంసం చేశారని తీవ్రంగా ధ్వజమెత్తారు. 1300 సంవత్సరాల చారిత్రక నేపథ్యం, 10 వేల మందికి ఉద్యోగం కల్పించిన ఆజంజాహి మిల్లు, 10 వేల మంది పేద మహిళలకు ఉపాధి కల్పించిన బీడీ పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, ఆసియాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్, తెలంగాణ ఉద్యమ సారథ్యం కలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాను రాజకీయ, ఆర్థిక, కాంట్రాక్టు వ్యాపార మొదలగు స్వప్రయోజనాల కొరకు ముక్కలు చెక్కలు చేసి, జైలు భూములను తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయల అప్పులు వరంగల్ ప్రజల నెత్తిన మోపి అభివృద్ధిని అడ్డుకున్న గత పాలనలో దగా పడిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదిమంది శాసన సభ్యులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కాలయాపన చేయకుండా ఉమ్మడి జిల్లాలో కాకతీయ టెక్స్టైల్ పార్క్ సంపూర్ణ అభివృద్ధి, త్వరిత గతిన మామునూరు అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణం, ఉత్తర తెలంగాణకు అవసరమైన అన్ని హంగులతో జైలు పునర్నిర్మాణం, పూర్తిస్థాయిలో ఐటీ పరిశ్రమ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం



చేపట్టడం పర్యాటక కేంద్రాల, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని, 2028 లో సాధారణ ఎన్నికలకు ముందే శాస్త్ర సాంకేతిక, ఉన్నత విద్య అభ్యసంచి నిరుద్యోగులైన ఉత్తర తెలంగాణ ప్రాంత వేలాదిమంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయాలని, వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు. దేశంలో ఇప్పటికే 22 రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సంస్థలు ఏర్పడ్డాయనీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఈ సంస్థ ఏర్పాటు చేయలేదని, మంత్రులు, శాసనసభ్యులు తమ సమిష్టి కృషితో ఈ సంస్థను కాకతీయ విశ్వవిద్యాలయం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉన్నత విద్యాసంస్థలతో పాటు అన్ని సౌకర్యాలు ఉన్న వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంఘాని మల్లేశ్వర్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు సమ్మయ్య, అధ్యాపకులు వీరమల్ల బాబురావు, శ్రీధర్ల ధర్మేంద్ర, న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్, రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే తదితరులు పాల్గొన్నారు.




## ఓ వైపు కోతులు, మరోవైపు కుక్కలుఆందోళనలో పట్టణ జనజీవనం

*పరకాల ప్రభాత వార్త*

)పరకాల పట్టణంలో కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మున్సిపల్ పరిధిలో వేలాదిరూపాయలు పన్నుల రూపంలో అధికారులు వసూలు చేస్తున్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల ఇబ్బందులు తీర్చాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉంది. పట్టణంలో కు క్కలు, కోతులు, పందుల స్వైరవిహారం ఎక్కువైనా అధికారులు పట్టించుకోవడం లేదు. అనేకమందిని కుక్కలు, కోతులు దాడి చేస్తున్నా నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ చిన్నపెద్ద తేడా లేకుండా కరుస్తున్నాయి. ఆసుపత్రికి వెళితే అక్కడ రేబిస్ వ్యాక్సిన్ లేదని వైద్య సిబ్బంది తిప్పిపంపుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏం ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. పలు వీధులలో చీకటి పడితే కుక్కలు దాడి చేసేందుకు వస్తున్నాయి. చెత్త నిల్వలను పందులు కదిలిస్తుండడంతో తీవ్రమైన కంపు కొడు తోందని, దోమలు, ఈగలు ఎక్కువై రోగాలకు గురవు తున్నామని చెప్తున్నారు. అదేవిధంగా వీధులలో కోతుల బెడద ఎక్కువైంది. అవి మందలుగా ఇళ్లలోకి వస్తున్నాయి. తి నుబండారాల పాత్రలు, సీసాలను సైతం ఎత్తుకె ళ్తున్నాయని స్థానికులు తెలిపారు. అడ్డగించిన వారిని కరుస్తూ భయపెడుతున్నాయి. ఇటీవల కుక్కలు, కోతులు, పందుల బెడద తీర్చాలని అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదని స్థానికులు తెలిపారు.అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్థానిక ఎన్నికలకు వెళ్ళితే రాష్టంలో అగ్గి రాజేస్తాం

*ప్రభాతవార్త సుబేదారి:*

**బీసీ బిల్లుకు బీజేపీ మద్దత్తు ఇవ్వకుంటే రాష్ట్రములో బీజేపీ కి జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతం అవుతాయి.**

**హన్మకొండలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం లో...**

**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

ఆదివారం రోజు హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అమరు వీరుల స్థూపం వరకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే రిజర్వేషన్ల సాధన ప్రక్కన పెట్టి పార్టీ పరంగా 42!! రిజర్వేషన్ల తో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లుతాం అనడం ద్వారా కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. బీసీ లకు 42!! రిజర్వేషన్లు సాధించకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీ కి పుట్టగతులు ఉండవని అన్నారు. 42!! రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల అఖిలపక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్ళి ఉద్యమించాలని అన్నారు. అలాగే కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ బీసీలకు 42!! రిజర్వేషన్లకు అనుకూలంగా స్పందించి రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీజేపీ పార్టీ కి జూబ్లీహిల్స్ ఫలితలే పునరావృతం అవ్వుతాయి అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ విజయం కాదని, అది ముమ్మాటికీ బీసీల విజయమే అని అన్నారు. రాష్ట్రము లో బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఏ పార్టీ అయ్యేతే బీసీలను విస్మరిస్తాయే ఆ పార్టీకి తప్పకుండ గుణపాఠం చెప్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలో పోటీ ప్రధాన పార్టీల మధ్య ఉండదని, బీసీ వర్సెస్ ఓసీల మధ్య నే ఉంటుంది అని అన్నారు. ఈ రోజు జరిగిన ర్యాలీలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, బోనగాని యాదగిరి గౌడ్, ఫైన్ కుమార్ యాదవ్, డా. చిర్ర రాజు గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, బచ్చు ఆనందం, అరేగంటి నాగరాజు, భీమగాని యాదగిరి, ఐలి చంద్రమోళి, వల్లల జగన్, పెరుమాండ్ల అనిల్, తుపాకుల రవి పంజల మధు, కోలా ప్రతాప్, తెల్ల సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, హైమావతి, మోనిక, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు



## కనులవిందుగా..

# పద్మశాలి కార్తీకమాస వనభోజనాలు

**మార్కండేయ వంశస్థులుగా కొనసాగుతున్న కార్తీకమాస వనభోజనాలు**

**కుల బాంధవ్యులు సంఘటితం కావడానికి మెరుగైన అవకాశం**

**హాజరైన నగర మేయర్, రాష్ట్ర మంత్రి, పుర ప్రముఖులు**

**వనభోజనాలకు సహకరిస్తున్న కుల బాందవ్యులకు కృతజ్ఞతలు**

**వరంగల్ జిల్లా పద్మశాలి గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు**



వరంగల్ బ్యూరో నవంబర్ 15 ప్రభాతవార్త

మార్కండేయ వంశస్థులుగా మార్కండేయ



పురాణంలో భాగంగా పద్మశాలి కులబంధువులు కార్తీకమాసంలో వనబోజనాలు కొనసాగిస్తున్నారు. కార్తీక మాసంలో వనభోజనాల విశిష్టత ఆధ్యాత్మికంగా సామాజికంగా, ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయాని విశ్వసిస్తారు. సామూహికంగా ప్రకృతి మధ్యలో భోజనం చేయడం స్నేహాలు, మానవ సంబంధాలు బలపడతాయి. ఉసిరి చెట్టు కింద విష్ణువును పూజించడం ద్వారా అశ్వమేధ యాగ ఫలితం లభిస్తుందని, సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. వనభోజనాలలో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంతో పాటు ఉసిరిని లక్ష్మీ ్మదేవి స్వరూపంగా పూజిస్తారని నాణుడి. చెట్లు, మొక్కలు, వృక్షాలను దైవస్వరూపాలుగా భావించే సంప్రదాయంలో భాగంగా వన భోజనాలు కొనసాగిస్తున్నారు.



**ఏడు సంవత్సరాలుగా**

ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో కార్తీక మాసం వనబోజనాల కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఏడు సంవత్సరాల క్రితం సుమారు వేయి మందితో కూడా ప్రారంభం కానీ వనబోజనాల కార్యక్రమం ప్రస్తుతం ఏడు వేల మంది పద్మశాలీలు కుటుంబాలతో పాల్గొనడం విశేషమని చెబుతున్నారు. వనభోజనాలకు అన్ని పార్టీల నాయకులు అన్నివర్గాల ప్రజలు వాణిజ్య వ్యాపార గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు ప్రభుత్వం అధికారులు సైతం పాల్గొనడం విశేషంగా భావిస్తున్నారు. ఇదే ఐకమత్యంతో కొనసాగిస్తే రాజకీయంగా సామాజికంగా కులాభివృద్ధికి దొహాధ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**పద్మశాలీల రాజకీయంగా**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పద్మశాలీలు రాజకీయంగా ముందంజలో ఉన్నారనే చెప్పొచ్చు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాధాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖలు కొనసాగు తున్నారు. రాజకీయంగా వీరి విజయానికి పద్మశాలీల కృషి ఎనలేనిదన్నది వాస్తవం. నగర మేయర్ సుధారాణి, మంత్రి సురేఖ ఉమ్మడి జిల్లా పద్మశాలీల అభివృద్ధికి సహకరించాలని విద్య వైద్యం రాజకీయంగా చేయూ తను అందిం చాలని వనబోజనాల వేదికనుండి విజ్ఞప్తి చేస్తున్నారు.



**కమ్యూనిటీ సహకారం**

కార్తీకమాసం వనభోజనాలకు ఉమ్మడి జిల్లలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలా, దేశాల నుండి సహాయ సహకారాలు



అందించడం సంతోషంగా భావిస్తున్నారు. ప్రతీ ఒక్క కుల బంధువులు ఎవరికీ వారే భాద్యతలు భుజాన వేసుకుని కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి అమోఘం అంటున్నారు. సుమారు ఏడు వేల మందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించడం భోజనాలు పెట్టడం ఒకరికి ఒకరు పరిచయాలు ఏర్పరుచుకోవడం బంధాలు బలపడుతాయాని భావిస్తున్నారు. వనభోజనాల కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన పద్మశాలి కులబంధువులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# "వేల్పుల సాంబయ్య జ్ఞాపకార్థం" సిమెంట్ బెంచ్‌ల వితరణ

గీసు గొండ ప్రభాతవార్త.

గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో మాజీ వార్డు సభ్యురాలు "వేల్పుల మమత సురేష్ ఖిదంపతులు వారి తండ్రిగారి జ్ఞాపకార్థం గ్రామంలో 25 వేల రూపాయల విలువగల సిమెంటు బెంచీలను గ్రామ ప్రజలు కూర్చునేందుకు నిన్న (ఆదివారం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి కుమారుడు "వేల్పుల సురేష్" మాట్లాడుతూ తన తండ్రి ఖివేల్పుల సాంబయ్య జ్ఞాపకార్థంఖి మా గ్రామంలో ఖాళీ సమయాల్లో వృద్ధులు, పిల్లలు, యువత, గ్రామస్తులు ఎవరైనాకానీ బెంచీలపై కూర్చుని కష్టసుఖాలను పంచుకునే అందుకు ఈ బెంచీలు తోడ్పడతాయని ఆకాంక్షి ంచారు. వీటిని గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేయనైనది. ఈ



కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణ కంటి రామ్మూర్తి, గ్రామస్తులు నమిండ్ల పరంజ్యోతి , రవి, చక్రపాణి, సంపత్, నరసయ్య, కృష్ణ, రాజయ్య, సురేందర్, కుమారస్వామి, సురేష్, పైడి, కుమార్, అజయ్, సునీల్, బంటి, నరసింహా స్వామి,





## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవంబర్16 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన మొట్ల శిరీష కిషన్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు. ఈ పథకం కింద ఇళ్లు కట్టుకున్న లబ్ధిదారులు కొన్ని వాయిదాలలో 5 లక్షల ఆర్థిక సహాయం అందుకున్నారు. ఇళ్లు నిర్మాణం పూర్తయిన సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేయగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్. నాగరాజు, గృహ ప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు బట్టలు పెట్టి ఆశీర్వదించారు. లబ్ధిదారుల ఆనందంలో ప్రభుత్వం ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొని ఆశీర్వదించారు

## ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సుబేదారిలో విస్తృత తనిఖీ

ప్రభాతవార్త సుబేదారి:



ఆదివారం రోజు సాయంత్రం సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ గారు తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని, అలాగే పాన్ షాపులు మరియు కిరాణా షాపుల్లో ప్రభుత్వం నిషేధించిన గుట్కా, ఖైని వంటి పదార్థాలను విక్రయించడం, వినియోగించడం నేరమని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఇటువంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ గారు హెచ్చరించారు. అదనంగా, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిని ఎవ్వరినీ ఉపేక్షి ంచబోమని, అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ గారు తెలిపారు.



# దొడ్డికొమురయ్య ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

**బచ్చన్నపేట, నవంబరు 16 ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలిఅమరుడు దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలం చిన్నరామంచర్ల గ్రామంలో కురుమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డికొమురయ్య విగ్రహాన్ని వారు కురుమసంఘం రాష్ట్ర, జిల్లా నేతలు ఎగ్గే మల్లేశం, క్యామ మల్లేశంలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కేమిడి కనకరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు



మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గుండెను ఎదురుగా పెట్టి పోరాడిన



మహాయోధులు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. భూమికోసం భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం సాయుధ పోరాటం చేసిన ఆయన స్ఫూర్తిని ప్రతీఒక్కరు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు అంకితభావంతో ముందుండి పోరాటాలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నాటి సాయుధపోరులో 4వేలమంది మరణిస్తే అందులో మొదటివ్యక్తి దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. నాటిపోరాట స్ఫూర్తితో నేడు ప్రతిగ్రామంలో కొమురయ్య విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. అమరవీరుల స్మరించు కునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ట్యాంక్‌బండ్‌పై విగ్రహం పెట్టాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో చరిత్ర ముద్రించాలన్నారు. కార్యక్రమం యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, కాంగ్రెస్ పార్టి మహీళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, పలుపార్టీ నేతలు ఇర్రి రమణా రెడ్డి, నాయకులు బి.సిద్దిలింగం. సెవెల్లి సంపత్, మల్లారెడ్డి, జంగిటి విద్యనాథ్, నల్ల నాగుల వెంకటేశ్వర్లు, ఖలీల్ బేగం, హరీష్, చౌదర్పల్లి కుమార్, రాజు, ఆయిల్ మల్లయ్య, కిష్టయ్య, సిద్ధారెడ్డి, స్వామి, రాజు గౌడ్, సిద్ధులు, కేమిడి కనకరాజ్, బాపురెడ్డి, రవి, పాపయ్య పాల్గొన్నారు.

# సామాజిక రంగాల్లో రజకులకు అన్యాయమే

**బచ్చన్నపేట, నవంబరు 16 ప్రభాతవార్త :**

రజకుల బతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా విద్యారంగంలో, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో వెనుకబడే ఉండటం చాలా బాధాకరమని మిన్నలాపురం జలంధర్ ఆవేదన వ్యక్తంచేశారు. బచ్చన్నపేట్ మండలం రజక భవనంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలంధర్, బచ్చన్నపేట్ రజక సంఘం కులంపెద్ద మనిషి దేవరకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, కళామండలి రాష్ట్రప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, జిల్లా ప్రధానకార్యదర్శి కొలిపాక రాములు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే దోబిలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం దేనికి సంకేతమో పాలక ప్రతిపక్ష నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నందున ముగ్గురు



రజక నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం అందుకు నిదర్శనమని వారన్నారు. 78 సం.లుగా బీసీలో రజక కులస్తులు ఉండటం చేత ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోక పోవడమే కాక విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాల్లో అభివృద్ధి చెందలేదు. కనీసం ఇప్పుడైనా ఎంపీలు, ఎమ్మెల్యేలు లోక్‌సభలో అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించే విధంగా చూడాలని కోరారు. అనంతరం జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్‌ను ఎన్నుకొని వారికి రాష్ట్ర అధ్యక్షులు గోపి, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఉల్లెంగులరాజు, జిల్లా ముఖ్యసలహదారులు మడెల్పాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య, దేవరకొండ మల్లేష్, దేవరకొండ రమేష్, పెలివెల్లి భారత్, రాజు, పి.శ్రీను, పి.బాను, కాసర్ల రాజు, దేగెరి బాల్‌రాములు, పి.శ్రీనివాస్, పోచంపల్లి చంద్రం, డి.మహేష్, డి.కనకయ్య, సాతెల్లి ప్రశాంత్, పోచంపల్లి నాగరాజు, పి.శ్రీనివాస్, పి.నర్సయ్య, డి.క్రాంతి, కాసర్ల రాములు, పి.చంద్రం, బి.వెంకటేష్, పి.భాను చందర్, పి.కర్ణాకర్, డి.మల్లేష్, డి.శ్రీను, కోలిపాక శ్రీకాంత్, కె.శ్రీనివాస్, పి.బాల్, మిన్నలాపురం కుమార్, నర్సి, పి.చందు, డి.బిక్షపతి, కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రామస్వామికి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు ప్రధానం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగపు విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్.రామస్వామికి అరుదైన గౌరవం లభించింది. బయోటెక్నాలజీ రంగంలో ఆయన చేసిన విశిష్ట పరిశోధనలకు గుర్తింపుగా, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్-2025ను చెన్నై, తమిళనాడులోని సైంటిఫిక్ లారియేట్స్ కమిటీ, ఈనెల14వ తేదిన ఆన్లైన్ వేదికగా ప్రధానం చేసింది. బయో టెక్నాలజీ రంగంల పరిశోధనలో ఆయన చేసిన సేవలు దేశవిదేశాలలో విశేష గుర్తింపు పొందాయి. గతంలో కూడా ఆచార్య రామస్వామి ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డు, అకాడమీ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ ఇండియా అవార్డు, స్టేట్ మైనారిటీస్ బెస్ట్ టీచర్ అవార్డు, అమెరికా సంయుక్త రాష్ట్రాల టాలెంటెడ్ సైంటిస్ట్ అవార్డు, టాలెంటెడ్ బయోటెక్నాలజిస్ట్ అవార్డుసహా అనేక జాతీయ, అంతర్జాతీయ



పురస్కా రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వ విద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామ చంద్రం, బోధన-బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు ఆచార్య రామస్వామికి అభినందనలు తెలిపారు.

## జనగామ వార్త



## కార్తీక దీపోత్సవాన్ని
# విజయవంతం చేయండి

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నేడు మంథని పట్టణంలో జరిగే కార్తీక దీపోత్సవం,శివ కళ్యాణం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆదివారం కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించే స్థానిక జూనియర్ కళాశాల మైదానాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం నిర్వహించే కార్తిక దీపోత్సవం, శివ కళ్యాణం కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ దీపోత్సవానికి వచ్చే భక్తుల కోసం దీపాలు సైతం తాము అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి చరణ్ (టీంకు), కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, ముస్కుల లోకేందర్ రెడ్డి, కిషన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

వృద్ధులు, దివ్యాంగులు, వితంతు పెన్షన్ దారులకు కొండ ప్రేమలత రవీందర్ దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం మంథని మండలం విలోచవరం గ్రామంలో కొండరవీందర్ దంపతులు గ్రామంలోని నిరుపేదలకు సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాయం అందించడంలో భాగం కావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విలోచవరం మాజీ సర్పంచ్ బండ రవి, మాజీ ఎంపీటీసీ లక్కాకుల స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లేష్, మీసాల రవి, పుట్ట సంతోష్, కౌటం రాజు, దేవరకొండ మహేందర్, దేవరకొండ గోపాల్, దేవరకొండ ఓదెలు, చెరుకు తోట రవి, జునగరి సుమన్, కార్తీక్, నవీన్, బాపు, జాగేటి బానయ్య, బండారి సమ్మయ్య, కొండ శంకర్, ఎరుకల అభిరామ్, తిరుపతి, ప్రభాకర్, శంకర్, పుట్ట రాజయ్య, లక్కాకుల కిట్టయ్య, మినుముల సమ్మయ్య, దేవరకొండ రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని కోర్టుకు ఇన్‌చార్జ్ పీపీగా చెలికల పద్మ

**గోదావరిఖని,ప్రభాత వార్త:**

గోదావరిఖని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న చెలికల పద్మజకు మరో కీలక బాధ్యత లభించింది. గత కొంతకాలంగా గోదావరిఖని అదనపు జిల్లా కోర్టులో ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన .. ఉత్తర్వులతో మంథని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఇన్‌చార్జ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది.తాజాగా బాధ్యతలు స్వీకరించిన పద్మజ, ప్రభుత్వ తరఫున కేసులను వాదించనున్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్, టీపీపీ కార్యదర్శి పెద్దెల్లి ప్రకాశ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సారెస్పీ రెండో దశకు బియన్ రెడ్డి పేరుతో నామకరణ చేయాలి

**-సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలి**

**-ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు**

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆదర్శలను త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాను బి యన్ రెడ్డి జిల్లాగా మార్చి ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు ఆయన పేరుతో నామకరణం చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే రాష్ట్ర ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు మాట్లాడుతూ నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచివేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాటపటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన త్యాగదనులను వారి ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాల్సి న గురు తరమైన బాధ్యత పాలకులపై ఉందని కానీ అది విస్మరించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు లేని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే విధంగా పాఠ్యాంశంలో చేర్చి స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు నామకరణం చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే నామకరణం చేయాలని అలాగే ట్యాంకుబండుపై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూపీఎన్ఎం, ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుధా ఏఐసిటియు జిల్లా కోశాధికారి మహమ్మద్ మసూక్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య కొల్లేటి సీతారాములు మహమ్మద్ అలీ సాబ్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ నాయకులు

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రారంభించారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి తన కళ్ళు ఆపరేషన్ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి, కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమంలో భాగంగా ఆమెకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చుక్క రమేష్ మాట్లాడుతూ గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, కష్టకాలంలో ఉన్న మండలంలోని ప్రతీ కార్యకర్తకు సహాయం అందించే దిశగా ఈ సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సేవాదళ్ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసీ డైరెక్టర్ హింగే రామరావు, మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్, యూత్ మండల అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, మండల సీనియర్ నాయకులు గన్న ప్రమోద్, దారావత్ రాజు, యార నర్సి రెడ్డి, మట్ట స్వామి యాదవ్, బండారి ప్రకాష్, అకేలి ప్రవీణ్, శంకేసి రమేష్, కానుగుల కుమారస్వామి, కోట నరేష్, కుక్కమూడి రాజు, పొన్నాల మైపాల్, ఇజ్జగిరి నరేష్, మండల కార్యదర్శి జంగిలి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు మహ్మద్ సర్వర్, అల్లాపురం ప్రదీప్, ఇట్టబోయిన ఐలయ్య, ఎన్ఆర్ఐ యశ్వంత్ లు పాల్గొన్నారు.

# పత్తి జిన్నింగ్ మిల్లుల సమస్యలు పరిష్కరించాలి

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త



పత్తి జిన్నింగ్ మిల్లుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గిర్నిబావి సెంటర్లో రైతు సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాసా కిసాన్ యాప్ వలన వరంగల్ జిల్లాలోని మిల్లులకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ వారు పత్తి మిల్లులకుపత్తి ముడి సరుకులు ఇచ్చి 500 కేజీ పత్తికి ఒక బెల్కు 1400 రూపాయలు ఇస్తున్నారు రైతులను దిగుమతి ఖర్చు లోడింగ్ కరెంట్ బిల్లు పత్తి జిన్నింగ్ మిల్లులు బరిస్తున్నారన్నారు. కానీ ప్రతి సంవత్సరం పెరుగుతున్న చార్జీలకు అనుగుణంగా సిసిఐ వారు ధరలు పెంచడం లేదని ప్రతి సంవత్సరం దూది దిగుబడిని బట్టి నెలకోసారి ధరలను నిర్ణయించేవారు. ప్రస్తుతం 15 రోజులకోసారి నిర్ణయిస్తున్నారు. సీ సిసిఐవారు అన్ని జిన్నింగ్ మిల్లులకు అవకాశం ఇవ్వకుండా కొన్ని మిల్లులకే అవకాశం ఇస్తున్నారు కానీ చాలా మిల్లులు మూతపడుతున్నాయని జన్నింగ్ మిల్లుల కెపాసిటీ బట్టి అన్ని మిల్లులకు సీసీఐవారి అవకాశం కల్పించాలని ఎకరాకు 7 క్వింటాల్ విధానం రద్దు చేయాలన్నారు. జన్నింగ్ మిల్లులకు 5 6 నెలలే పని ఉంటుందని, జిన్నింగ్ మిల్లులు నష్టం కలగకుండా ప్రస్తుతం సీసీఐ విధానాన్ని సవరించాలన్నారు. పత్తి కొనుగోలుపై ఆంక్షలు ఎత్తివేయాలని రైతులకు జిన్నింగ్ మిల్లులకు ఎలాంటి నష్టం కలగకుండా సమిష్టి చర్చ జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పుచ్చకాయ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, మండల కార్యదర్శి అక్క పెల్లి సుధాకర్, మండల కమిటీ సభ్యులు పుచ్చకాయల మహేందర్‌రెడ్డి, బోల్ల రమేష్, కోడం రమేష్, కొంగర నరసింహా స్వామి, కటకం సామమూర్తి, పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్‌పి నుండి బుర్రి సాగర్ సస్పెండ్

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



బహుజన రాజ్యాధికార పార్టీ నుండి బుర్రిసాగర్‌ను తొలగించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆర్పిఐ పార్టీలో పనిచేస్తున్న నాతో ఉన్న నాయకత్వానికి మాయమాటలు చెప్పి మాతో కొత్త పార్టీ పెడదామని లేనిపోని అపోహలు కల్పించి నాతో బహుజన్ రాజ్యాధికార పార్టీ నా ద్వారా స్థాపింపజేసి ఆ సభలో నన్ను మెజార్టీ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎన్నుకున్నారని, కానీ రాష్ట్ర కమిటీ మెజార్టీ అభిప్రాయాలను ధిక్కరిస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న బుర్రి సాగర్ వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని భావించిన రాష్ట్ర కమిటీ మెజార్టీ నాయకత్వం బుర్రి సాగర్ ను పార్టీ నుండి తొలగించడం జరిగిందని ఇట్టి విషయాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఉద్యమకారులు గమనించాలని వారు పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, నవంబర్ 16, ప్రభాతవార్త



నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సోదరుడు దొంతి రామ్ రెడ్డి నళిని రెడ్డి దంపతుల కుమార్తె దొంతి సాహితి రెడ్డి అనిరుద్ రెడ్డిల వివాహ వేడుకకి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండం రామానంద్, నెక్కొండ నర్సంపేట మార్కెట్ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. వీరితో పాటు నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, ఏజిపి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్, మహమ్మద్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల మధుకర్ రెడ్డి, ఇదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాత్రల ప్రత్యేక బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



వివిధ దేవస్థాన యాత్రలకు వెళ్లే ప్రత్యేక బస్సు ను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శనివారం రాత్రి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో టూర్ ప్యాకేజీ లో భాగంగా నర్సంపేట నుండి 36సీట్లు గల సూపర్ లగ్జరి బస్సు ద్వారక తిరుమల, పిఠాపురం, అన్నవరం, సింహాచలం, విశాఖపట్నం ఆర్కే బీచ్, అంతర్వేది, యానాం చూసుకుని మంగళవారం రోజున రాత్రి 09గంటలవరకు నర్సంపేట చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలియజేసారు. టూర్ కి వెళ్లే భక్తులందరికి పలు సూచనలు చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

# మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**గాంధీనగర్, కమలాపూర్ క్రాస్ వద్ద బీటీ రోడ్ల విస్తరణ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గండ్ర**

**డిసెంబర్ 31 నాటికి పనులన్నీ నాణ్యతతో పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే**

గణపురం(భూపాలపల్లి), 16 నవంబర్16, ప్రభాతవార్త

వచ్చే ఏడాది జరుగనున్న మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. ఆదివారం జయశంకర్భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్



గ్రామంలో, భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.25 కోట్లతో గాంధీనగర్(గణపురం మండలం) టు జంగాలపల్లి(ములుగు జిల్లా) పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.25 కోట్లతో కమలాపూర్(భూపాలపల్లి మండలం) టు పసరా(ములుగు జిల్లా) వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధ గిరిజన మేడారం సమ్మక్క- సారక్క జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతరకు వెళ్లే మార్గాలలో ఎక్కడా రోడ్ల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే సీఎం ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా ఈ మార్గాల్లో బీటీ రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ, మరమ్మత్తులు పనులను వేగంగా పూర్తి చేసి, మేడారం జాతర ప్రారంభం నాటికి అన్ని రహదారులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. సదరు కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయకుండా, నాణ్యత విషయంలో రాజీపడకుండా, నిర్దిష్ట గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# వనభోజనాలతో ఐక్యత..స్నేహ భావం

**మున్నూరు కాపు ఆధ్వర్యంలో వైభవంగా కార్తీక వనభోజనాల సందడి.**

ఏన్కూరు, నవంబర్16, ప్రభాత వార్త :

కార్తీక మాస వన భోజనాలతో ఐక్యత..స్నేహభావం పెంపొందుతుందని మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు..మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం అన్నారు.కార్తీకమాసం పురస్కరించుకొని మం డల కేంద్రమైన ఏన్కూరు సమీపంలోని శెట్టిపల్లి వెంకట రామారావు మామిడి తోట లో మున్నూరు కాపు ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం వైభవంగా జరిగింది. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన సమా రాధ న..వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మున్నూరు కా పు మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ముందుగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసి..శివుడికి అభిషేకాలు చేసిన అనంతరం ఉసి రి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావే శంలో ముఖ్య అతిథిలుగా మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు.. పుటం పురుషోత్తం పాల్గొని మాట్లాడుతూ..ఎంతో పవిత్రమైన కార్తీక మాసంలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించడం సంతోష కరమన్నారు.కార్తీక మాస వనభోజనాలు ఐక్యతకు



ప్రతీకలని ఆయన అన్నారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల ని ఆయన సూచించారు.చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో మున్నూరు కాపు లంత ఏక మయ్యి ఐక్యతతో స్నేహ భావంతో మెలగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడ తాయని అన్నారు.

మున్నూరు కాపు మండల నాయకులు శెట్టిపల్లి వెం కటేశ్వరరావు మాట్లాడుతూ..కార్తీకమాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది అని..ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం..ఆరోగ్య సందేశాన్ని కార్తీక వన భోజనాలు మనకు సాటి చెబుతున్నాయని అన్నారు.హైందవ ధర్మం మార్గాన్ని అ నుసరించి అనాదిగా వస్తు న్న ఎన్నో పర్వదినా లను మనం పాటిస్తూ వస్తున్నామ ని..ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం.. దీనినే కార్తీక వనభోజనాలుగా



మున్నూరు కాపు ఆధ్వర్యంలో జరుపుకోవడం మన అందరికీ ఎంతో సంతోష దాయకరమన్నారు.మనమందరము ఒకచోట చేరి సామూ హిక వనభోజనాలు చేయడం అభినందనీయమన్నారు.అనంతరము మున్నూరు కాపు సంఘ నాయకులను శాలువాలతో సన్మానించారు.ఈకార్య క్రమంలో ట్రస్ట్ బో ర్డు కార్యదర్శి కనిశెట్టి నర్స య్య,సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జ నార్ధన్,శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కనిశెట్టి నరసయ్య,కాసిన్ని శ్రీనివాసరావు,ఆవుల నర్స య్య,తోట రామచంద్రయ్య,పిన్ని వెంకట నారాయణ,పేట్రపోలు వరశంకర ప్ర సాద్,ముదిగొండ నరసింహారావు,ఇవ్వూరి సైదులు,పాశం నరసింహారావు,ఆది నర సింహారావు,ముదిగొండ నాగేశ్వరరావు,ఆది వెంకటేశ్వర్లు,మున్నూరు కాపు ఏన్కూ రు కాపు సోదరులు,సోదరీమణులు పాల్గొన్నారు.

# ఘనంగా కమ్మ జనసేన వన సమారాధన

వైరా టౌన్ నవంబర్ 16 (ప్రభాతవార్త)

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమ్మ జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రం సోమవరం గ్రామ సమీపంలోని మామిడి తోటలో కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వన సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,కమ్మ కులస్తులు ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కమ్మ కులస్తులు ఏ రంగంలో ఉన్న కమ్మ జాతి అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. కమ్మ జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహానుభావుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.తాతల తండ్రుల నాటి నుంచి కమ్మ జాతికి గౌరవమైన పేరు ఉంది. గ్రామీణ ప్రాంతాల నుంచి రైతుగా కార్పొరేట్ వ్యవస్థల్లో సీఈవోలుగా పరిశ్రమల స్థాపించి అన్ని వర్గాలకు సముచితస్థానం కల్పించిన ఘనత కమ్మ కులస్తులదే నని అన్నారు.కమ్మ కులస్తులు ఇతర కులాల అన్ని వర్గాలను గౌరవించే విధంగా ఉండాలి.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తన హయాంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని అన్నారు.వైరా ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాన ని అన్నారు. జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారులు నిర్మించా జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్ననని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కమ్మ జన సేవా సమితి సంఘం నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నూతన కార్యవర్గం ఎన్నిక

భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది. జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశం కు జిల్లాలోని ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కొలిపాక శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులుగా బూర్ల క్రిష్ణ ప్రసాద్, ఉమేశ్వరి, ఉపాధ్యక్షులుగా కుసుమ సుధాకర్, మంచికట్ల శకుంతలదేవి, దుంప రాజు, పేరాల రవి, ప్రధాన కార్యదర్శిగా బిట్ల రాజా రవి తేజ, సహాయ కార్యదర్శి గా కోటేశ్వర్రావు ,విశ్వనాథం, ప్రకాష్, ఆనంద్, కోటి, కోశాధికారి వంగ కుమారస్వామి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ డాక్టర్ ప్రశాంత్, రాణా ప్రతాప్, కళ్యాణి, సంతోష్, తుల శ్రీనివాస్, కార్యాలయ కార్యదర్శి అనీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరస్వామి, సభ్యులుగా సురేష్, వెంకటేశం, మనోజ్ఞ, శ్రీహరి, రవీందర్, నాగరాజు, నరేష్, వంశీ, మహేందర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పిట్ట ఉమాదేవి తెలిపారు.

## నేడు కామేపల్లి పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల

కామేపల్లి,నవంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి పెద్ద చెరువులో పెంపకం నిమి త్తం చేప పిల్లలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ఉదయం 8 గంటలకు విడుదల చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మత్స్య సహకార సొసైటీలకు ఉచితంగా చేప పిల్లలను అందజేస్తున్న ట్లు తెలిపారు.చేప పిల్లల పంపిణీ కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే కనకయ్య ప్రారంభిస్తారని తెలిపారు.వివిధ చిన్న చెరువులకు కామేపల్లి మండల కార్యాలయం వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ ప్రజాప్రతి ధులు,మాజీ ప్రజాప్రతినిధులు,అనుబం ధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయ న కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశానికి హాజరైన నాయకులు

తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామపంచాయితీలో లబ్ధిదారులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆదివారం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో లబ్ధిదారులను ఆశీర్వదించగా నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు, కెవిఎం కళాశాలల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, తాళ్ళూరి వేలాద్రి, దివెల కృష్ణయ్య, దివెల బాబు, మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, జక్కంపూడి రమేష్, జెకేనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యభిచార స్థావరంపై పోలీస్ దాడులు

## మహిళలు అరెస్ట్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాత వార్త:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ నడిబొడ్డున గుట్టుచప్పుడు కాకుండా అత్యంత రహస్యంగా నడుపుతున్న హైటెక్ వ్యభిచార స్థావరంపై పోలీసులు శనివారం రాత్రి మెరుపుదాడి చేసి పత్తిపాక రోడ్ లోని సెక్స్ రాకెట్ గుట్టును రట్టు చేశారు. ఈ ఆకస్మిక దాడిలో వ్యభిచారకేంద్రం నిర్వహిస్తున్న ప్రధాన నిర్వాహకురాలితో పాటు ఐదుగురు మహిళలను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు సమాచారం.మహబూబాబాద్ లో కొన్ని రోజులుగా వ్యభిచార కార్యకలాపాలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులతో పోలీస్ లు ఆ వైపుగా దృష్టి సారించారు. విశ్వసనీయ సమాచారంతో పక్కా వ్యూహంతో దాడికి దిగాలని ఆదేశాలు జారీ చేశారు. రంగంలోకి దిగిన పోలీస్ బృందం, నెహ్రూ సెంటర్ సమీపంలో పత్తిపాక రోడ్ లో ఉన్న వ్యభిచార గృహంపై శనివారం అర్ధరాత్రి దాటాక దాడులు నిర్వహించారు. ఈ వ్యభిచార దందా మహబూబాబాద్ పట్టణం నడిబొడ్డున జనసంచారం ఎక్కువగా ఉన్న రద్దీ ప్రాంతంలోనే కొనసాగుతోంది. నిఘా పెట్టి దాడి నిర్వహించిన పోలీసులు, సంఘటనా స్థలం నుంచే ప్రధాన నిర్వాహకురాలు, వ్యభిచారంలో పాల్గొంటున్న ఐదుగురు మహిళలను అరెస్ట్ చేసినట్లు వీరిలో కొందరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యభిచార గృహాన్ని సీజ్ చేసి నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఏకం కావాలి

**త్యాగాలు కమ్యూనిస్టులవి... భోగాలు మతోన్మాదులవి**

**మతోన్మాద పార్టీలు భోగాలు అనుభవిస్తున్నాయి**

**సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు**

గోదావరిఖని, ప్రభాత వార్త:

ప్రజా స్వామ్యబద్ధ పోరాటాల ద్వారా కార్మిక, ప్రజా హక్కుల సాధన కోసం మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా ర్యాలీ చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు సూచించారు. సిపిఐ వందవ సంవత్సరం ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నగరంలో ఘనంగా జరిగిన బస్ జాతా కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై పోరాటానికి పిలుపు

"త్యాగాలు కమ్యూనిస్టులవి... భోగాలు మతోన్మాదులవి" అని నేతలు వ్యాఖ్యానించారు. రాష్ట్ర శతజయంతి బస్ జాతా ఆదివారి నాడు గోదావరిఖని చేరుకోగా, నగరంలోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గంగానగర్ నుంచి మెయిన్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో నేతలకు ఘనంగా పూలదండలు సమర్పించారు. మతోన్మాద పార్టీలు భోగాలు అనుభవిస్తున్నాయి..."దేశంలో మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా లేకపోవడం వల్ల మతోన్మాద పార్టీలు ప్రజా, కార్మిక, కిషన్ హక్కులను గాలికొదిలి భోగాలు అనుభవిస్తున్నాయి. అన్ని వామపక్ష సంఘాలు ఇప్పుడు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది" అని నేతలు హితవు పలికారు. సిపిఐ పార్టీ వందేళ్ల చరిత్రలో ప్రజల కోసం సాగించిన ఉద్యమాలు, ప్రత్యేకించి నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన తెలంగాణ ఉద్యమం, సాయుధ పోరాటాలు, సింగరేణి సమస్యలకు ప్రత్యామ్నాయ పోరాటాలు గురించి గుర్తుచేశారు.వందేళ్లలో నిరంతరం ప్రజా సేవ"భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా, కార్మిక, కిషన్ సమస్యలపై నిరంతరంగా ఉద్యమాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందింది. సిపిఐ త్యాగం వెలకట్టలేనిదని, భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యేక స్థానం ఉందని" నాయకులు పేర్కొన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే శతజయంతి ముగింపు సభను ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వాలపై విమర్శలు"కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెడుతూ, హిందుత్వం ఏజెండాను నెరిపించుకుంటూ, నక్సలైట్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి చంపుతున్నారని, ఖనిజ సంపదను కార్పొరేట్ లకు అప్పచెప్పుతున్నారని, ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తూ, ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ అంటూ అరెస్టు చేస్తూ, ఎన్కౌంటర్లు నిర్వహిస్తున్నారని" తీవ్రంగా విమర్శించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, ప్రజానాట్య మండలి నేతలు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిపిఐ రాష్ట్ర సమితి, నగర కమిటీ, మహిళా నేతలు తదితరులున్నారు.

# మెగా జాబ్ మేళాలో 374 మంది కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



మీసింగరేణి యాజమాన్యం ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 374 మంది కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థలోని అన్ని ఏరియాలకు సంబంధించిన ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. మొదట ప్రతి ఏరియా నుంచి ఒక్క ముఖ్య అతిథి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులు, సింగరేణి సిఎంబీ ఎన్ బలరాం పత్రాలు అందజేశారు.తదుపరి, మిగతా అర్హులందరికీ జీఎమ్ పర్సనల్ అండ్ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, జీఎమ్ పర్సనల్ ఈఈ అండ్ ఆర్ సి ఏ మురళీధర్ పత్రాలు ఇచ్చారు.రామగుండం 1 ఏరియా వివిధ గనులు శాఖల మాజీ ఉద్యోగుల పిల్లలకు 26 మంది (10 మహిళలు, 16 పురుషులు) కారుణ్య నియామక పత్రాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, సింగరేణి సిఎంబీ, డైరెక్టర్లు, కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీ, కార్మిక సంఘ సిబ్బంది, ఇతర అధికారులు, కార్పొరేట్ పర్సనల్ శాఖ జెనరల్ మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, ఏరియా పర్సనల్ అధికారి, అభ్యర్థులు పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డు అధికారుల జాబితా విడుదల

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారదర్శక పరిపాలనకు, సేవలకు మరింత వేగం అందించేందుకు కార్పొరేషన్ అధికారులు అన్ని వార్డుల వారీగా ఆదివారం ప్రత్యేక అధికారులను నియమించారు. నగర ప్రజలు తమ ప్రాంతంలోని సమస్యలను నేరుగా వార్డు అధికారులకు తెలియజేసేందుకు నూతనంగా అధికారుల ఫోన్ నంబర్లు కూడా అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థలో 26 వార్డులు ఉన్నాయి.ప్రతి వార్డుకు ప్రత్యేకంగా అధికారుల నియామకంప్రతి వార్డులోని రోడ్లు, డ్రైనేజ్, నీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధం సహా అన్ని మౌలిక సదుపాయాల నిర్వహణ బాధ్యత ఆ వార్డు అధికారులదే. ప్రజలు తమ ప్రాంత బాధ్యతదారుడైన వార్డు అధికారికి నేరుగా ఫోన్ చేయడం ద్వారా సమస్యలను రిపోర్ట్ చేయవచ్చు

### అధికారుల బాధ్యతలు

ప్రతి వార్డు అధికారి వార్డులో సమస్యలను గుర్తించి, తక్షణ స్పందనతో పరిష్కారం చేయాల్సి ఉంటుంది. ప్రజలు రోడ్డు దెబ్బతిన్నా, వీధిలైట్లు పనిచేయకపోయినా, డ్రైనేజ్‌నీటి సమస్యలు ఉన్నా, స్వయంగా అధికారికి ఫోన్ చేసి మాట్లాడొచ్చు. ప్రజలు తమ సమస్యలు నేరుగా అధికారికి చెప్పి వేగంగా పరిష్కారం పొందాలని కోరింది.ప్రజల వంతు భాగస్వామ్యం పారదర్శక పరిపాలన, ప్రజా భాగస్వామ్యం లక్ష్యంగా, అత్యంత క్లిష్టమైన సమస్యలను కూడా వార్డు అధికారుల సమన్వయంతో వేగంగా పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ కష్టపడుతోంది. "ప్రతి సమస్య పరిష్కారానికి ఆరిక సరిపోయేలా తెలియజేయండి" అంటూ అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఇకకూ ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అధికారులు హామీ ఇస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు అంతా సిద్ధం

**ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు అంతా సిద్ధం చేసినట్లు ఎస్‌జిఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. జిల్లాలోని రామగిరి మండలం గల రాణి రుద్రమదేవి స్టేడియంలో ఉన్న సింగరేణి స్విమ్మింగ్ పూల్‌లో 69వ ఎస్‌జిఎఫ్ అండర్14 బాలబాలికల రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను ఈ నెల 17 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి సుమారు 520 మంది క్రీడాకారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను తెలంగాణ జట్టుకు ఎంపిక చేసి, వచ్చే నెల న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# జర్నలిస్టులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు

## కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 16.



ఆదివారం జాతీయ దినపత్రిక దినోత్సవం సందర్భంగా దినపత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు ఖిబెంగాల్ గెజిట్ఖి అనే దినపత్రిక మొట్టమొదటిసారిగా బెంగాల్ రాష్ట్రం నుండి 1779 న వెలువడినదని తెలియజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొనిజాతీయ దినపత్రిక దినోత్సవం జరుపుకుంటున్నారని వారు అన్నారు. దినపత్రికలు ప్రతి పౌరుడు రోజూ చదవాలని పేర్కొంటూ,విద్యార్థులకు కూడా చాలా ఉపయోగకరమనీ తెలియజేశారు.దినపత్రికలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారదులుగా ఉంటారని వీరి వృత్తి కత్తి మీద సాము వంటిదన్నారు. విలేకరులకు అటు పాలకులు నుండి ప్రభుత్వం నుండి క్రిమినల్ నుండి బ్యూరోక్రాట్స్ నుండి రిస్కు ఉంటుందని తెలియజేశారు.అయినా వాటిని అధిగమించి జర్నలిస్టులు దినపత్రికలలో వారు ఏదైతే తెలియజేయాలి అనుకున్నారో ఆ విషయాన్ని నిక్కచ్చిగా ప్రజలకు అందేటట్లు సమాచారాన్ని చేరవేస్తారని,అందుకు విలేకరులకు విజ్ఞానంతో పాటు రాజకీయాల మీద అవగాహనతో ఉంటారన్నారు.వీరు ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచుటక రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుటకు కంకణం కట్టుకుంటారని ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# ప్రతిభ పురస్కారం అందుకున్న జతిన్

చిన్నగూడూరు ప్రభాతవార్త



వరంగల్ లో ఈరోజు ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కార్తీకమాస వనబోజన సమారాధన కార్యక్రమం జరిగింది ఇందులో బాగంగా విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రదానం జరిగింది. చిన్నగూడూరు మండల చెందిన పత్తిపాక నరేష్ సంగీతల కుమారుడు జతిన్ కు శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధు సుధనా చారిగారి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఈ పురస్కారాలు అందజేయడం జరిగింది.

# రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైనబండపల్లివెంకటేశ్వర్లు

## అఖిల భారత రైతు కూలీ సంఘం

చిన్నగూడూరు ప్రభాతవార్త



మండలానికి చెందిన కామ్రేడ్ వెంకటేశ్వర్లు నల్లగొండలో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలోవ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోయింది. ప్రభుత్వ విధానాల వలన వ్యవసాయ రంగంలో విదేశీకంపెనీల జోక్యం ఎక్కువైంది. మరొకవైపు వ్యవసాయ కూలీలకు చేతినిండా పని దొరకపోవడం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు వ్యవసాయ రంగానికి విస్తరింప చేసి వారిని ఆదుకోవాలని వెంకటేశ్వర్లు అన్నారు.వ్యవసాయ రంగాన్ని కూడా విదేశీ బహుళ సంస్థలకు అప్పగిస్తుందన్నారు. దీనివలన వ్యవసాయ రంగం నాశనమై రైతాంగం కూలీలుగా మారుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ కూలీలను రక్షి ంచుకోవాలని అన్నారు.

# దివ్యాంగులైన న్యాయవాదుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా

## హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్

మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్టంలో వివిధ న్యాయస్థానాల్లో ప్రాక్టీస్ చేస్తున్న దివ్యాంగులైన న్యాయవాదుల సమస్యల సాధన కొరకు కృషి చేస్తానని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని కళ్యాణ్ నగర్ లోని దివ్యాంగుల ఛానల్ జవాబ్ టీవీ కార్యాలయం లో జరిగిన దివ్యాంగులైన న్యాయవాదుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాపోలు భాస్కర్ మాట్లాడుతూ రాష్టంలోని వివిధ న్యాయస్థానాల్లో ప్రాక్టీస్ చేస్తున్న దివ్యాంగులైన న్యాయవాదుల రక్షణ చట్టం కోసం కృషి చేస్తానని, వారి హక్కుల సాధన కోసం వికలాంగుల చట్టం 2016 పక్కాగా అమలు అయ్యేటట్టు న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం చేస్తానని, పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులైన న్యాయవాదులకు అవసరం అయిన ఏఐబిఈ పరీక్షల మెటీరియల్ న్యాయ ప్రవేశం కొరకు న్యాయ ఉద్యోగ పరీక్షల మెటీరియల్ ను ఉచితంగా అందిస్తామన్నారు. అదేవిధంగా దివ్యాంగులైన న్యాయవాదుల వయస్సు, ప్రాక్టీస్ కాల పరిమితితో సంభందం లేకుండా బార్ కౌన్సిల్లో ఎన్రోల్ అయిన ప్రతి ఒక్కరికి పది లక్షల రూపాయల జీవిత భీమా, మెడిక్లయిమ్ ఇవ్వాలని, బార్ కౌన్సిల్ ఎన్రోల్మెంట్ ఫీజులో కూడా రాయితీ ఇవ్వాలని, అందుకు అవసరం అయిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయ స్థానాల్లోని భవనాల్లో దివ్యాంగు లైన న్యాయవాదులు సక్రమంగా ప్రవేశం కల్పించే విధంగా ర్యాంపుల ఏర్పాటు, వీల్ చైర్స్ ఏర్పాటుతో పాటు హైకోర్టు, జిల్లా కోర్టుల్లో దివ్యాంగులైన న్యాయవాదుల వాహనాల పార్కింగ్ కోసం కోర్టు భవనాలకు సమీపంలోనే



పార్కింగ్ స్థలాలు ఏర్పాటు కోసం రాజేంద్ర నగర్ లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవనంలో కూడా పార్కింగ్ స్థలాల కోసం, వారికి ప్రత్యేక ఛాంబర్ కోసం హైకోర్టు చీఫ్ జస్టిస్ నీ కలిసి వినతిపత్రం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన న్యాయవాదుల పలు సమస్యలను హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ సదస్సు దృష్టికి తీసుకొని రాగా, సదస్సు నిర్వాహకులు దివ్యాంగుల చట్టం 2016 పలు చట్టాల న్యాయ పుస్తకాలు , ప్రభుత్వ జీవో ప్రతులు అందించారు. అనంతరం రాపోలు భాస్కర్ సదస్సుకు హాజరైన దివ్యాంగులైన న్యాయవాదులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోని సదస్సుకు వికలాంగుల నెట్వర్క్ వ్యవ స్థాపకులు, జవాబ్ టీవీ ఛానల్ సిఇఓ నల్గొండ శ్రీనివాసులు, వివిధ జిల్లాలకు చెందిన దివ్యాంగులైన హైకోర్టు న్యాయవాదులు ఎంఎ షకీల్, ఇనుముల సత్యనారాయణ, కె. దేవేందర్, ఏ. ప్రవీణ్ యాదవ్, ఎం. దినేష్ రెడ్డి, వై. శివ యాదవ్, బి. తాయప్ప, జె. మల్లేష్ యాదవ్, ఎన్జిఓ సంస్థ న్యాయవాది ఎన్. దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రికల్‌షాఫ్ దగ్ధం

### రూ.10లక్షల ఆస్తినష్టం

నెల్లికుదురు, నవంబర్ 16, ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు మండల కేంద్రంలో ఓ ఎలక్ట్రికల్‌షాఫ్ విద్యుత్‌షాక్‌కు గురై దగ్ధం కాగ రూ.10లక్షల విలువైన ఆస్తినష్టం కలిగినట్లు సంభదిత షాపు యజమాని బుద్దె నగేష్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...మండల కేంద్రానికి చెందిన పిచ్చిరెడ్డి సినిమా టాకీస్ ఎదురుగా ఉన్న శ్రీరామబాలాజీ ఎలక్ట్రికల్‌షాపులో శనివారం రాత్రి సమయంలో విద్యుత్‌షార్టు సర్క్యుట్‌తో నింపు అంటుకోగా షాపులో విలువైన విద్యుత్ మోటర్లు, సమర్స బుల్ మోటర్లు, విలువైన విద్యుత్ వైర్, విద్యుత్ ప్యాన్లు, లక్షలాధి రూ. ఇంజన్ ఆయిల్, విలువైన ఆశీర్వాద్ పైపులు, వివిద రకాల విద్యుత్ మోటర్లు, నగతు గల్లా పెట్టెలో ఉన్న నగదు రూ.2లక్షలు ఇలా మొత్తం విద్యుత్ షార్టు సర్క్యుట్‌తో రూ.10వేల ఆస్దినష్టం కలిగిందని, ఈ విషయాన్ని ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చిప్పునటికి సకాలంలో ఆగ్నిమాపక ఇంజన్ వచ్చి ఆగ్నిని నియంత్రించినా ప్రనయోజనం లేకుండా పోయిందనని భోరునా విలిపిస్తూ బాదితుడు తెలుపుతూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# అధికార పార్టీ అనుచరుడికి పోలీసుల అండ్డదండలు

**కేసు ఫైల్ చేసిన అరెస్టుకు ఆలస్యం ఎందుకు.?**

**ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా?**

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




అధికార పార్టీకి చెందిన రంజిత్‌పై క్రైబెండోవర్, రౌడీ షీట్ ఉన్న అతనిపై కేసు నమ్మోదె ఆరు రోజ్మలైన అరెస్టు చేయకపోవడానికి కారణం ఏంటని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్ ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేయడమేనన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరిఖనిలోని విఠల్ నగర్‌లో నిబంధన విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపును అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి, మూసివేయించినందుకు కక్షతో ఈ నెల 11న రంజిత్ అనే వ్యక్తి ధర్మ సమాజ్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కనకం గణేష్ మహారాజ్‌పై దాడి చేసి ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించాడన్నారు. ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తానని రౌడీ షీట్, క్రైబెండోవర్ కేసులు ఉన్న రంజిత్ బహిరంగగానే హెచ్చరికలు జారీ చేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్య ఆరు రోజులు అవుతున్న ఎమ్మెల్యే అనుచరుడు అయినందుకే పోలీసుల అతడిని అరెస్టు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో అతన్ని అరెస్ట్ చేయకపోతే ధర్మ సమాజ పార్టీ తరపున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి జిల్లా కన్వీనర్ ఆరెపల్లి జెకర్ బాబు మహారాజ్, జిల్లా ప్రచార కమిటీ నాయకులు ఎదుల్ల శంకరయ్య మహారాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు అవునూరి సతీష్ కూమర్ మహారాజ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు ఆషాడం ముఖేష్ మహారాజ్, ఆరెపల్లి లక్ష్మణ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.4వేల పెన్షన్ కోసం వృద్ధులు ఎదురు చూపులు

నెల్లికుదురు ( ఇనుగుర్తి ), నవంబర్ 16, ప్రభాత వార్త



మండలం లోని వివిధ గ్రామం లోని వృద్ధులు వితంతువులు గీత కార్మికులు ఒంటరి మహిళలు వికలాంగులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నాలుగు వేల రూపాయల పెన్షన్ కోసం ఎదురు చూస్తూన్నా రు గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో ఎంతో ఆర్భాటంగా ప్రకటించి ఎన్నికలలో విజయం సాధించిప్రభుత్వం ఏర్పాటు చేశారు దీనితో కాంగ్రెస్ కు ఓటేసిన నిరుపేద లు తమకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ వస్తుంది అని ఆశించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఆ నాలుగు వేలు రూపాయలు పెన్షన్ఇవ్వక పోవడముతో మండలం లోని వేలాది మంది పెషన్ దారులు అనేక ఇబ్బందులు పడుచున్నారు చాలా మంది పెన్షన్ దారులు షుగర్ బీపీ టీబీ మొదలగు వ్యాధులతో బాధపడుచున్నారు ప్రస్తుతం ప్రభుత్వం అందించే రెండు వేల రూపాయలు పెన్షన్ సరిపోవడం లేదని ఆవేదన చెందుచున్నారు చిన్న నాగారం గ్రామానికి చెందిన అనాథలైన బైరు సోమక్కా మద్దెబోయిన లక్షి ్మ కోలా జయమ్మ కముటం ప్రమీల మొదలగు ఒంటరి మహిళలు కేవలం ప్రభుత్వం అందించే రెండు వేల పెన్షన్ తోనే నెలరోజులు జీవనం కొనడగించాలి రోజు రోజు కు పెరుగుతున్న కూరగాయల ధరలు నిత్యావసర వస్తువుల ధరాలతో పెరిగిన నూనె సబ్బులు ధరలతో ప్రభుత్వం అందించే రెండు వేల రూపాయల పెన్షన్ సరిపోవడం లేదని కావున ప్రభుత్వం వెంటనే నాలుగు వేల రూపాసలా పెన్షన్ అందించాలని వృద్ధులు వికాకంగులు ఒంటరి మహికలు లు కోరుచున్నారు అంతే కాకుండా 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలనీ మండల వాసులు కోరుచున్నారు



# అనారోగ్యంతో మరణించిన రాజు కుటుంబానికి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సాంత్వన

## బియ్యం అందజేత

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ పీకే రామయ్య కాలనీకి చెందిన కొత్తగట్టు రాజు (35) అనారోగ్యంతో బాధపడి వారం రోజుల క్రితం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంగతి తెలిసిందే. రాజుకు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు, వికలాంగురాలు అయిన తల్లి ఉన్నారు. కార్ డ్రైవర్‌గా పని చేస్తూ ఇందిరమ్మ కాలనీలో అద్దె గదిలో కుటుంబంతో కలిసి జీవిస్తూ వచ్చిన రాజు గత కొన్ని నెలలుగా తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతున్నారని స్థానికులు తెలిపారు. రాజు పరిస్థితిని గమనించిన ఇందిరమ్మ కాలనీ యువకులు సోషల్ మీడియా ద్వారా సమాచారం చేరవేసి, స్థానిక వాట్సాప్ గ్రూపుల ద్వారా నగదు చందాలు సేకరించి ఆసుపత్రి ఖర్చులకు పంపినట్లు తెలిసింది. అయినప్పటికీ రాజు గత వారం రోజుల క్రితం చికిత్స పొందుతూ మరణించడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. మృతుని అంత్యక్రియ లకు కాలనీ ప్రజలు చందాలు పోగుచేసి సహకరించగా, రాజు క్రిస్టియన్ మతపరుడు కావడంతో గోదావరిఖని పాస్టర్ అసోసియేషన్ సభ్యులు అంత్యక్రియలను నిర్వ హించారు. మరణించిన రోజునే సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరఫున రూ. 2,000 నగదు సహాయాన్ని అందజేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అదే



విధంగా సోమవారం జరగనున్న జ్ఞాపకార్థ కూటం కోసం ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సహాయానికి రాజు కుటుంబం, స్థానికులు మడిపెల్లి మల్లేష్ సహా ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ సత్నామీ, ధనంజయ, పాస్టర్ దుర్గా, సారథి తదితరులు పాల్గొన్నారు..

# వయోవృద్ధుల సేవలు సమసజాసనికి ఎంతో అవసరం

### జిల్లా సంక్షేమ అధికారిని జయంతి

*నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:సీనియర్స్ సీజన్స్ సేవలు నేటి సమాజానికి ఎంతో అవసరమని హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిణి జె. జయంతి అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర సీనియర్ సీజన్స్ కాన్ ఫెడరేషన్ (టెస్కాన్) హైదారాబాద్ వారు హనుమకొండలోని వృద్ధుల డే కేర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జయంతి గారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా వారు ప్రసంగిస్తూ.. ఉమ్మడి కుటుంబము నుండి వ్యక్తిగత కుటుంబాలుగా మారుతున్న క్రమంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వయోవృద్ధులే వీరికి మార్గదర్శనం చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో, యువతలో పొడసూపుతున్న పెడధోరణితో, ఉన్నతమైన సామాజిక సంబంధాలు, నైతిక విలువలు పతనమవుతున్నాయని అన్నారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యసలకు జిల్లాస్థాయి అధికారులు స్పందిస్తున్నారని, ఖి2007 తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టంఖి పై ఇంకా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మరో రెండు డేకేర్ సెంటర్ల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ తో సంప్రదిస్తున్నామని అన్నారు. వృద్దాప్యంలో మీరు చేస్తున్న సామజిక సేవలు ఎంతో ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన ఖిటెస్కాన్ఖి రాష్ట్ర అధ్యక్షులు పి. రామచద్రయ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో సీనియర్ సిటిజన్స్ ఉద్యమం బలంగా ఉన్నదని, అనేక సామాజిక, వయోవృద్ధుల సంక్షేమ




కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇదేవిధంగా ఇతర జిల్లాలలో కూడా కార్యక్రమాలు ఏర్పాటుచేసి, ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. 'టెస్కాన్' సంస్థ కార్యదర్శులు విశ్వనాథం, నాగేశ్వర్ రావు కార్యవర్గ సభ్యులు భూషిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్యక్రమ ఎజెండాను ప్రవేశపెట్టి కార్యక్రమంలో చర్చించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు దామెర నర్సయ్య (విశ్రాంత డి. ఎస్. పి), మాట్లాడుతూ వయో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిస్తూ,, రాష్ట్రస్థాయిలో పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇతర మండలాలనుండి రాపాక నర్సింహరాములు, ఈగ సత్యనారాయణ, నల్లా మనోహర్ రెడ్డి, కోన్ రెడ్డి మళ్ళా రెడ్డి, కటకం సంపత్, కోమటి రాజేందర్, హనుమకొండ సి.డబ్ల్యూ.సి. సభ్యులు, సైకాలజిస్ట్ కజాంపురం దామోదర్, హనుమకొండ సేనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ఉపాధ్యక్షులు, నాగులగాం నర్సయ్య, సహాయ కార్యదర్శులు చిదురాల సత్యనారాయణ, మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్షీ ్మనారాయణ, గంగారపు యాదగిరి, గంటి సాంబయ్య, గోకారపు రాజేందర్ డేకేర్ సెంటర్ ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ ఉష, అసిస్టెంట్, వాణి పాల్గొన్నారు.

# వైభవంగా సువర్ణలక్ష్మి దాంపత్య మహాయజ్ఞం

*పరకాల నవంబర్ 16 (ప్రభాత వార్త)*

పరకాల నియోజకవర్గంలోని దామెర శివారులో ఆదివారం శ్రీవేణుదత్త సువర్ణలక్షి ్మ దాంపత్య మహాయజ్ఞం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. భగవాన్ శ్రీరామదూత స్వామివారి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాయజ్ఞ కార్యక్రమంలో 7500 కుటుంబాలు పాలుపంచుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన విశేష పూజలు మహాయజ్ఞం అనంతరం శ్రీరామదూత స్వామి పాల్గొన్న వేలాది మంది భక్తులకు దాంపత్యజీవనం, ఆశాంతికి కారణాలు, యోగక్షేమాలు వంటి అంశాలపై సందేశం అందించారు. ఎటువంటి ఆశాంతి లేని కుటుంబం ద్వారానే మంచి సమాజం ఏర్పడుతుందని, తద్వారా ఆ గ్రామం, దేశం శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లుతుందని ఉపన్యసించారు. భార్య, భర్తలతో ఆర్థిక, మానసిక, ఆరోగ్యం, సంతానక్షేమం వంటి మానసిక ఆశాంతి వల్ల అకాల మరణాలు సంభవిస్తున్నాయని, స్త్రీలు సమాజానికి ముఖ్యమైన బిందువు అని వారిని పూజించడం ద్వారానే శాంతి కలుగుతుందని వివరించారు. అనంతరం సుఖ



జీవనం సాగించేందుకై వారికి మంత్రోపదేశం చేశారు. పరకాల, ఆత్మకూర్, శాయంపేట, హన్మకొండ, వరంగల్ తదితర ప్రాంతాల నుండి హాజరైన వేలాది మంది భక్తులను ఆయన ఆశ్వీరదించారు. యజ్ఞంలో పాల్గొన్న కుటుంబ సభ్యులకు పూజ సామాను, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శాసనమండలి విపక్షనేత సిరికొండ మధుసూదన చారి కుటుంబ సభ్యులు, శ్రీరామదూత సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న శునకాలు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వీధి కుక్కల ప్రబలింపు ఆందోళన కలిగించే స్థాయికి చేరింది. ముఖ్యంగా రాత్రివేళ ఏ వీధిలో చూసినా గుంపులుగా తిరుగుతున్న శునకాల తో ప్రజల్లో భయాందోళనలు పెంచుతోంది. ఏది పిచ్చి కుక్కో ,ఏది అసలు కుక్కో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పల్లె ప్రజానీకం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ జీవనం గడపాల్సిన దుస్థితి నెలకొన్నది .వీధికుక్కలు దాడులెప్పుడూ ఎవరి మీద పడతాయో అన్న భయం చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరిలో నెలకొంది.

**గొర్రెల మందలపై పంజా విసురుతున్న శునకాలు.**

..ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, యాదగిరిగుట్ట ,ఆలేరు, మోటకొండూరు, ఆత్మకూరు, మోత్కూరు తదితర మండలాల్లో గొర్రెల మందపై వీధి కుక్కల దాడులు పెరిగాయి. ఒకే రాత్రిలో 100గొర్రెలను చంపేసిన ఘటనలు పలుచోట్ల నమోదు కావడం గొర్రెల కాపరుల ఆగ్రహానికి కారణమవుతోంది. ఇప్పటికే భారీ నష్టాలతో అల్లాడుతున్న గొర్రెల కాపరులు ఇప్పుడు శునకాల బెడదతో జీవాల మందల వద్ద రాత్రింబవళ్ళు నిద్రాహారాలు మాని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది . కొన్ని మండలాల్లో మిట్ట మధ్యాహ్నం పూట గొర్రెల పాకల్లో వీధి కుక్కలు చొరబడి ముక్కు పచ్చులారని గొర్రెల పిల్లలను కొరికి చంపేసిన సంఘటన సైతం లేకపోలేదు . యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ శివారులో ఎగ్గిరి సంపత్ కుమార్ కు చెందిన 80 గొర్రెలను వీధి కుక్కలు చంపేసాయి. అలాగే మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో బండ నరసయ్య, బండ వెంకన్న ,బండ సైదులుకు చెందిన సుమారు 100 గొర్రెలను వీధి కుక్కలు కొరికి చంపేసాయి. దీంతో కుటుంబ జీవనోపాధి కోసం పోషించుకుంటున్న గొర్రెల ను వీధి కుక్కలు కొరికి చంపేసిన ప్రభుత్వం నుంచి నయా పైసా పరిహారం అందిన దాఖలాలు లేకపోవడంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డ సంఘటనలు లేకపోలేదు . నిత్యం ఏ కుక్కల మంద దాడి చేసి తమ జీవాలను కొరికి చంపుతాయోన్న ఆందోళనల నడమ గొల్ల కురుమలు జీవన కొనసాగిస్తున్నారు. కుక్కల దాడిలో మూగజీవాలు మృత్యువాత పడుతున్నా సంబంధిత అధికారులు నిరక్ష ్య ధోరణి పాటిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**మున్సిపల్, పంచాయతి శాఖలు ఏం చేస్తున్నాయి?.**

..వీధి కుక్కల నియంత్రణ బాధ్యతలో ఉన్న అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ పంచాయతీలలో స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిలిచిపోయాయి. పట్టణాల్లో అమలు చేస్తున్నారనే పేరుకే కార్యక్రమాలు నత్త నడకన కొనసాగుతున్నాయి. కుక్కల భద్రపర్చే కేంద్రాలు లేకపోవడం, అందుబాటులో వాహనాలు,సిబ్బంది తక్కువగా ఉండటం సమస్యలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ప్రజల ఫిర్యా దులు కాగితాలకే పరి మితం కావడం ప్రజా ఆగ్రహాన్ని పెంచుతోంది. ఇదిలా ఉంటే ఉమ ్మడి నల్గొండ జిల్లాలో 2022 సంవత్సరంలో సుమారుగా 24ఎ ేల824 మంది కుక్క కాటుకు గురైతే అందులో నల్గొండ జిల్లాలో 12వేల114మంది, సూర్యాపేట జిల్లాలో 8వేల110మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,600 మంది,అదే 2023 సంవత్సరంలో 30వేల672 మంది కుక్క కాటుకు గురైతే అందులో నల్గొండ జిల్లాలో 15వేల 312మంది, సూర్యాపేట జిల్లాలో 9వేల200 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6వేల160 మంది,అదే 2024 సంవత్సరంలో 37 వేల 230 మంది కుక్కకాటుకుగురవుతే అందులో నల్గొండ జిల్లాలో 18వేల710 మంది,సూర్యాపేట జిల్లాలో 11వేల220 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 7వేల300మంది, అదే 2025 సంవత్సరంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 32 వేల600 మంది కుక్కకాటు గురవుతే అందులో నల్గొండ జిల్లాలో 16వేల 300 మంది, సూర్యాపేట జిల్లాలో 10 వేల 100 మంది,యాదాద్రి భువనగిరి జిల్లాలో 6వేల 200 మంది చొప్పున కుక్కకాటు గురైనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తీసుకోవాలని,రేబీస్ వ్యాక్సిన్ను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని,దాడులకు గురైన ప్రాంతాల్లో ప్రత్యేక శునక నియంత్రణ బృందాలు ఏర్పాటు చేసి వీధి కుక్కల దాడులనుంచి కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వీధుల్లో శునకాల స్వైర విహారం కొనసాగుతుండగా, వాటి నియంత్రణలో అధికారుల నిరక్ష ్య ధోరణి ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తోంది. సమస్యను చిన్నచూపు చూడకుండా అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. .




# క్రీడా పాఠశాల ప్రారంభం

*ప్రభాతవార్తా సుబేదారి:*



హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా పాఠశాలను ఆదివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ క్రీడల మత్స్యశాఖ మాత్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిర్లాజయ్యా, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజ్ , తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాత్రైలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్గా బొర్రాజ్ఞానేశ్వర్, రాష్ట్ర క్రీడల శాఖ విసి అండ్ ఎం డి సుమబాల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

# మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పరకాల నవంబర్ 16 (ప్రభాత వార్త)కార్తీక మాస మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికోరారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో సోమవారం నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసిరేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షి ంచారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అరె అర్చకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక హోమాలు,పూజలు

*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త*

:20వ మండల పూజ మహోత్సవంలో భాగంగా భువనగిరి పట్టణం శబరి నగర్లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం బ్రహ్మశ్రీ శానగొండ శివ కిరణ్ శర్మ, కాశి పంతులు ఆధ్వర్యంలో గణపతి హోమం, ఓంకార ధ్వజారోహణ, మండల కాల హోమగుండ ఆవిర్భావము ధ్వజ పూజ,సుదర్శన హోమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేటి నుండి జనవరి 14 వరకు అయ్యప్ప స్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన పూజారి నరేంద్ర శర్మ,జితేంద్ర తివారి,మాజీ చైర్మన్ బెలిదె వెంకటేష్,మంచాల ప్రభాకర్, దిడ్డి సత్య, గాదె శ్రీనివాస్, చింత రవీందర్, చీకటిమల రాములు, ముఖ్య సలహాదారులు పసుపునురి నాగభూషణం, మంచి కొండ వినోద్,రావుల శ్రీధర్, చామ రవీందర్,పోకల సోమన్న,సుగ్గుల చంద్రశేఖర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**టీఎస్ జేయు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు**

**పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదు**

**పాల్గొన్న జి.డబ్ల్యు.ఎం.సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**



వరంగల్ సిటీ నవంబర్ 16 ప్రభాతవార్త



సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఆదివారం నగరంలోని 22వ డివిజన్ పరిధి వాసవి కాలనీ ఇన్నర్ వీల్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని (నేషనల్ ప్రెస్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య, నేత్ర పరీక్ష రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి.ఎస్.జే.యు) వరంగల్ జిల్లా బాధ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛకు, పరిధికి భంగం కలిగించేలా ఎవరూ కూడా ప్రవర్తించకూడదని అన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వృత్తి బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి, బీజేపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షుకూర్, ఏజే మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ రమేష్, ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గజ్జె గోవర్ధన్, టీఎస్ జె యు రాష్ట్ర నాయకులు నాగరాజు, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, గంగరాజు, కృష్ణ, కోశాధికారి సత్యం, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, సురేష్, రాజు, అశోక్, అవినాష్, డా.దయాకర్ వైద్య బృందం, ఎంజీఎం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

**రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) సమర్పించాలని కలెక్టర్ను సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## భక్తజనంతో మురిసిన కాళేశ్వరం

**ఆలయ ప్రాంగణమంతా భక్తులమయం**

**అభిషేక పూజలకు బారులు తీరిన భక్తులు**

**ఆలయానికి లభించిన ఆదాయం రూ.4,40,000**

మహాదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి వారి ఆలయం భక్తజనంతో మురిసిపోయింది. ఆదివారం ఉదయం నుండి భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి గోదావరి మాతకు దీపాలు వదిలారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవి(పార్వతి మాత) అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి దీపారాధనలు చేశారు. ముగ్గులు వేసి లక్ష వత్తులు వెలిగించారు. ఆదివారం సెలవు కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయి సందడిగా కనిపించింది. ఆలయంలోని వివిధ పూజలు లడ్డు ప్రసాదాల ద్వారా ఆలయానికి రూ 4,40,000 / ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. నేడు కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా కాళేశ్వరం దేవస్థానంలో మొదటిసారిగా ఆలయ అధికారులు నిర్వహిస్తున్న నందీశ్వరునికి అభిషేకం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అధికారులు తెలిపారు. నందీశ్వర అభిషేకం పూజలో పాల్గొనే భక్తులకు జాతకంలో తెలియని దోషాలు, దీర్ఘకాలికంగా పట్టిపీడిస్తున్న బాధలన్నీ త్రయోదశి రోజున ప్రదోషకాలంలో జరిగే నందీశ్వర అభిషేకం వలన తొలగిపోతాయని ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణింద్ర శర్మ తెలిపారు.



## నిడిగొండ త్రికూటాలయంలో ఘనంగా కార్తీకదీపాలు

రఘునాథపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త :



రఘునాథ పల్లి మండలంలోని నిడిగొండలోని త్రికూటాలయంలో ఆదివారం కార్తీకమాస దిపోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా త్రికూటాలయానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్తీకదీపాలను వెలిగించారు. దీంతో మహిళలు వెలిగించిన దీపాల కాంతుల్లో త్రికూటాలయం కాంతులీనింది. అనంతరం భక్తులు శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.